
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 186 | ది.26-9-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# 15 రోజుల్లోనే పరిహారం అందించాం



- దేశంలో ఎక్కడాలేని విధంగా బాధితులకు అత్యధిక ఆర్థిక సాయం
- వరద బాధితులకు రూ.602 కోట్ల పరిహారం పంపిణీ
- బాధితులకు మనోధైర్యం కల్పించాం
- అత్యంత పారదర్శకంగా నష్ట గణన
- సీఎంఆర్ ఎఫ్‌కు రికార్డు స్థాయిలో రూ.400 కోట్ల విరాళాలు
- దాతలందరికీ పాదాభివందనం చేస్తున్నా
- బాధితులకు సాయం అందించడంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాం
- శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే సహించేది లేదు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడి
- వరద బాధితులకు విజయవాడ కలెక్టరేట్ లో పరిహారం పంపిణీ చేసిన ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** బుడమేరు వరదలు, భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు దేశంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో కేవలం పక్షం రోజుల్లోనే నష్ట పరిహార సాయం అందించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వరదల వల్ల రాష్ట్రంలో మొత్తం రూ.7600 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు. బుధవారం విజయడలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వరదబాధితులకు పరిహార పంపిణీ కార్యక్రమం జరిగింది. వరద నష్ట పరిహార పంపిణీ చేసిన సమాచార లేఖలను అబ్దిదారులకు లాంఛనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ బుడమేరు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుతో పాటు వరదల్లో నష్టపోయిన వారికి రూ.602 కోట్ల మేర నష్ట పరిహార సాయాన్ని బాధితుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని చెప్పారు. వదర బాధితులకు సాయం అందించడంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే ఈ నెల 30వ తేదీ నాటికి వాటినిక కూడా పరిష్కరించి సాయం అందిస్తామని చెప్పారు. చిట్ట చివరి బాధితుడికీ సాయం అందే వరకు విశ్రమించబోమని వరద సహాయక చర్యలు చేపట్టినప్పుడే హామీ ఇచ్చానని ఆ మేరకు అత్యంత పారదర్శకంగా లబ్దిదారుల జాబితా ఎంపిక చేసి ఆ జాబితాలను సచివాలయాల్లో ప్రదర్శించి, బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. సీఎం ఇంకా ఏమన్నారంటే...

**వరదల నష్ట పరిహారాన్ని బాధితుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం..** ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు కలుపుకొని మొత్తం రూ. 7,600 కోట్ల మేర నష్టం వచ్చింది. నేనెప్పుడూ చూడనటువంటి విపత్తు ఇది. ఒక ప్రాంతంలో 42 సెం.మీ. వర్షపాతం నమోదైంది. బుడమేరు ప్రాంతంలో ఎప్పుడూ నంతగా ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చింది. గత ప్రభుత్వం చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి. గతంలో బుడమేరు ఆధునికీకరణకు రూ. 57 కోట్లు ఇస్తే గత ప్రభుత్వం నిర్లక్ష్యం, రాజకీయ వివక్షతో ఆ పనులను రద్దు చేసింది. 11.90 లక్షల క్యూసెక్కుల సామర్థ్యమున్న ప్రకాశం బ్యారేజీకి రికార్డు స్థాయిలో ఒక్కసారిగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు గత పాలకుల నిర్లక్ష్యాలు రెండు కలిసి ప్రజలకు శాపాలుగా మారే పరిస్థితి వచ్చింది.

**బాధితులకు మనోధైర్యమిచ్చాం..** సింగునగర్‌లోని పరిస్థితిని చూసి కలెక్టరేట్‌లోనే మకాం వేసి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాం. అప్పటి పరిస్థితిని చూస్తే చాలా బాధేస్తుంది. సీఎస్ మొదలు సీనియర్ ఐఏఎస్ అధికారులను వార్డుల్లో పెట్టి ప్రత్యక్షంగా సహాయక చర్యలను పర్యవేక్షించాం. వరద సహాయక చర్యల కోసం ఒక్కో జిల్లాకు రూ.3 కోట్లు తక్షణ సాయం కింద నిధులిచ్చి ఆర్డర్ల కోసం నిరీక్షించకుండా ఖర్చుపెట్టమని ఆదేశాలిచ్చాం. కేంద్రంలో ఉన్న ప్రముఖులతో మాట్లాడి రాత్రికి రాత్రి ఆరు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను, 100 పవర్ బోట్లు, హెలికాప్టర్లు తెప్పించాం. 120 బోట్లు, 150 డ్రోన్లు కూడా ఉపయోగించాం. గండ్లు పూడ్చడంతో పాటు నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను కూడా తొలగించాం. ప్రమాదకర ప్రాంతాలకు అయితే నేను నాలుగైదుసార్లు వెళ్లాను. ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తెప్పించుకొని అవసరమైన సహాయసహకారాలు అందించాం. బాధితులకు మనోధైర్యం కల్పించాం. డ్రోన్లు, ఫైర్ ఇంజిన్లు ఉపయోగించడం వంటి వినూత్న కార్యక్రమాలతో సహాయమందించాం. సహాయకచర్యల్లో వేలాది మంచి పనిచేశారు. కోటి 14 లక్షల నీటి బాటిళ్లు, 37 లక్షల లీటర్ల పాలు, 47 లక్షల బిస్కెట్ ప్యాకెట్లు, 5 లక్షల గుడ్లు పంపిణీ చేశాం. కోటి 15 లక్షల ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశాం. 5000 క్వింటాళ్ల కూరగాయలను 2,45,000 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశాం. ఫైర్ ఇంజిన్లను ఉపయోగించి దాదాపు 75 వేల ఇళ్లను, 330 కిలోమీటర్ల మేర రహదారులను, వీధులల్లోని బురదన శుభ్రం చేశాం. దాదాపు 20 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తరలించాం. భవిష్యత్తులో ఇలాంటి వరదలు ఏవైనా ఎదురైనప్పుడు ఈ అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ విపత్తు నిర్వహణ కొత్త ఆవిష్కరణకు దారితీసింది.

# త్వరలో మరో 35 వేల ఉద్యోగాలు

- ఉపాధి లేక యువత చెడు వ్యసనాల బాట
- విద్యార్థుల నైపుణ్య శిక్షణ ప్రభుత్వం బాధ్యత
- వచ్చే ఏడాది నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్ లో ఇంటర్న్‌షిప్
- కనీస ప్రమాణాల్లేని ఇంజనీరింగ్ కాలేజీలకు సీఎం హెచ్చరిక
- 38 కాలేజీల్లో బీఎఫ్‌ఎస్‌ఐ స్కిల్ ప్రోగ్రాం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చటంతో పాటు... నైపుణ్యాల అభివృద్ధి చిరునామాగా తీర్చిదిద్దుతామని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యాలు నేర్పించే గమ్యస్థానంగా హైదరాబాద్ ను విశ్వ వేదికపై నిలబెట్టేందుకు అందరి సహకారం కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణలో గత పదేండ్లలో నిరుద్యోగం పెరిగిందని, గత పదేండ్లలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించలేదని అన్నారు. టీఎస్పీఎస్సీ వెబ్ సైట్లోనే 30 లక్షల మంది నమోదు చేసుకున్నారని, రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగులు వీధిన పడే పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని, తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. డీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, తదితర ఉద్యోగాలన్నీ కలిపి మరో 35 వేల ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. రాబోయే రెండు మూడు నెలల్లో మరో 35 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బుధవారం ఉదయం మాసబ్? ట్యాంక్? జేఎన్టీయూ ఆడిటోరియంలో రాష్ట్రంలోని 38 కాలేజీల్లో బీఎఫ్‌ఎస్‌ఐ నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, బీఎఫ్‌ఎస్‌ఐ కన్సార్టియం ప్రతినిధులు మమతా మాదిరెడ్డి, రమేష్ ఖాజా, ఎక్విప్ సంస్థ ప్రతినిధులు హేమంత్ గుప్తా, జి.సాయికిరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న యువతను తయారు చేసి.. ఉపాధికి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే బీఎఫ్‌ఎస్‌ఐ ప్రతినిధులతో చర్చలు జరిపామని, వారు ఇచ్చిన ప్రతిపాదనలతో ఈ వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు డిగ్రీలో చేరిన పది వేల మంది డిగ్రీ విద్యార్థులు తమ పట్టా పొందే నాటికి నైపుణ్యాన్ని నేర్చుకునేలా ఈ ప్రోగ్రాం రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ రంగంలో ఉద్యోగాలకు ఢోకా ఉండదని అన్నారు. అవసరమైన నిధులను ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఎక్విప్ సంస్థను, ఈ కోర్సు సిలబస్ను రూపొందించిన బీఆర్ఎస్ఎఫ్ ప్రతినిధులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతిభ ఉన్నా, నైపుణ్యం లేకపోతే యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కవని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఏటా మూడు లక్షల మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొంది కాలేజీల నుంచి బయటకు వస్తున్నారని, కానీ ఇండస్ట్రీ అవసరాలకు సంబంధించిన నైపుణ్యం లేకపోవడంతో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని అన్నారు. అటు పరిశ్రమలకు తమ సాంకేతిక నైపుణ్యమున్న ఉద్యోగుల కొరతను ఎదుర్కుంటున్నాయని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని అన్నారు. అందులో భాగంగానే యువతకు నైపుణ్య శిక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. డిగ్రీలు, ఇంజనీరింగ్ విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి ఇంటర్న్‌షిప్ కూడా ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా సమకూరుతుందని అన్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని, చదివిన డిగ్రీకి, మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు గ్యాప్ ఉంటోందని సీఎం అన్నారు. బీఎఫ్ఎస్ఐకు అవసరమైన స్కిల్స్ నేర్పేందుకు ఈ కోర్సు ప్రారంభిస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు అందించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. డ్రగ్స్, గంజాయి నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. వ్యసనాల నుంచి యువతను బయటపడేయాలంటే ఉపాధి కల్పించాల్సిన అవశ్యముందన్నారు.

# రానున్న 5 ఏళ్లు అభివృద్ధివైపే ప్రభుత్వం పయనం

- చింతలపూడి ఎత్తిపోతలను పూర్తిచేసి రైతుల కలను సాకారం చేస్తాం...
- నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి




**నూజివీడు/ఏలూరు,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** చింతలపూడి ఎత్తిపోతల పథకాన్నిపూర్తిచేసి నూజివీడు నియోజకవర్గ ప్రజల కలను సాకారం చేస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. బుధవారం నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి 100 రోజుల్లో ఎన్ .డి. ఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అక్కడ ప్రజల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా మూలన పడిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తిచేసి నియోజకవర్గం ప్రజలు, రైతులకు సాగు, త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రానున్న ఐదేళ్లలోఅన్ని రంగాల్లో అభివృద్ధివైపే పరుగులు పెడుతుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని రంగాలను విచ్ఛినం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వరదల సమయంలో ముఖ్యమంత్రి బాధ్యతాయుతంగా ఆపదలో వున్న ప్రజలను ఆదుకునేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకున్నారన్నారు. సహాయ పునరావాస కార్యక్రమాలపై ప్రజలచే శభాష్ అనిపించుకున్న ప్రభుత్వం మనదని అన్నారు. వరద బాధితులను ఆదుకునే కార్యక్రమంలో బాగంగా నష్టపోయిన వారికి బుధవారం నష్టపరిహారం విడుదల చేయడం జరిగిందని మిగిలిన వారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని దివాళతీసే పరిస్థితికి తీసుకువచ్చి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అధోగతిపాలు చేసిందన్నారు. ఈ దుస్థితిని తలచుకుంటేనే నిద్రపట్టేదికాదన్నారు. అయితే సమర్థుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమం కోసం కృషిచేసే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వంటి నాయకులు కలిగిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికే అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. వరదలు మూలంగా బాదితులను ఆదుకునేందుకు స్వయంగా ముఖ్యమంత్రే క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వారిని ఆదుకునేందుకు తపన పడేవారని, అదే పరిపాలనా దక్షతకలిగిన నారా చంద్రబాబునాయుడు పనితీరు నిదర్శనమని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతినెలా 1వ తేదీన ఇవ్వాల్సిన జీతాలను 22వ తేదీ వరకు ఇచ్చే పరిస్థితి ఉండేదికాదన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈ సమయంలో రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఘనమైన విజయాన్ని అందించారని ఈ విజయాన్ని కూటమి ప్రభుత్వం విజయంగా భావించకుండా బాధ్యతగా భావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. 100 రోజులు పూర్తిచేసుకున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచేత అనిపించుకుంటుందని తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలో 64 లక్షలు మంది సామాజికి పింఛన్ దారులకు 3 వేల రూపాయలు నుంచి 4 వేల రూపాయలకు పెన్షన్ పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి 7 వేలు రూపాయలు అందించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం లక్షా ముప్పై వేల మంది సచివాలయాల సిబ్బందితో ఒకరోజులోనే పంపిణీ చేస్తున్నామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు: మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** రానున్న కొద్ది సంవత్సరాల్లో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో ఐదు లక్షల మంది శిక్షణ పొందిన అభ్యర్థుల అవసరం ఉంటుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ ఖాళీల భర్తీకి నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయగలిగితే రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. బుధవారం నాడు మాసబ్ ట్యాంక్ లోని ఫైన్ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన బిఎస్ ఐ ఎస్ (బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్స్యూరెన్స్) నైపుణ్య శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో శ్రీధర్ బాబు ప్రసంగించారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏనాడు నిరుద్యోగ యువత ఆకాంక్షలను గుర్తించలేకపోయిందని ఆయన ఎద్దేవా చేసారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యార్థులు, యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని శ్రీధర్ బాబు తెలిపారు. 5-6 నెలల పాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా శ్రమించి ఈ శిక్షణ కోర్సుకు రూపకల్పన చేసిందని వెల్లడించారు. ఇంజనీరింగ్, ఐఐటీ, మెడిసిన్ లాంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు బాగానే ఉన్నా బిఎ, బికాం, బిఎస్సీ లాంటి డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయని ఆయన అన్నారు. వీరితో పాటు ఇంజనీరింగ్ చదివినా అవకాశాలు దక్కని వారిని దృష్టిలో పెట్టుకుని నైపుణ్య శిక్షణ కోర్సుకు రూపల్పన చేసినట్టు వివరించారు. తాను ఎక్విప్ అనే సాంకేతిక శిక్షణ అందించే సంస్థను సంప్రదించినప్పుడు వారు సానుకూలంగా స్పందించడం ఉత్సాహాన్నిచ్చిందని వెల్లడించారు. సామాజిక బాధ్యత కింద ఎక్విప్ రూ.2.5 కోట్ల వ్యయంతో ఏటా పదివేల మందికి ఉచితంగా ట్రెయినింగ్ ఇవ్వడానికి ముందు కొచ్చిందని తెలిపారు.

# రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తాం

- ఔత్సాహిక గ్రామీణ యువతకు అవగాహన కల్పించి అమలు
- ప్రతి నియోజకవర్గంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం
- రూ.20 లక్షల నుంచి రూ.కోటి వరకు యూనిట్లు
- గరిష్టంగా రూ.50 లక్షల రాయితీ
- ఎన్డీయే ప్రభుత్వంలో సమర్థవంతంగా వినియోగిస్తాం
- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని గ్రామీణ ఔత్సాహిక యువతను, రైతులను వ్యాపారవేత్తులగా మార్చేందుకు పక్కా ప్రణాళికతో పని చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం అమలు చేసేందుకు కసరత్తు చేసామని బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. లబ్ధిదారుల ఎంపిక నుంచి పర్యవేక్షణ, ప్రజెక్టు రిపోర్టు తయారీ, దరఖాస్తు సమర్పణ, బ్యాంకర్ల ప్రోత్సాహం వంటి అన్ని అంశాల్లో పశు సంవర్ధక శాఖ అధికారుల సహకారం ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. దశల వారీగా నియోజకవర్గాల్లో పథకం గ్రౌండింగ్ అయ్యే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. వ్యాపార ధోరణిలో జీవాల పెంపకం బీ జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకానికి 50 శాతం రాయితీ అందిస్తున్నామని వెల్లడించారు. కనిష్టంగా రూ.20 లక్షల నుంచి గరిష్టంగా రూ.కోటి వరకు 50 శాతం రాయితీ, 10 శాతం రైతు వాటాతో పాటు మిగిలిన 40 శాతం బ్యాంకు రుణం మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. బ్యాంకర్ల ప్రోత్సాహం బీ జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం పూర్తి స్థాయిలో అమలు జరిగేందుకు, వేగంగా రుణాలు మంజూరు అయ్యేందుకు బ్యాంకర్ల ప్రోత్సాహం అందించే విధంగా కృషి చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. పథకం సద్వినియోగం బీ గత వైసీపీ ప్రభుత్వంలో రైతు ప్రయోజనం కలిగే ఎటువంటి నిర్ణయాలు, ప్రత్సాహక చర్యలు చేపట్టలేదని మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లలా వారీగా లక్ష్యం ఏర్పాటు చేసుకుని జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

# జర్నలిస్టుల హెల్త్ కార్డు పరిమితిని రెండు లక్షల నుంచి పది లక్షల పెంచండి

- రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఏ.పి.ఏం.పి. ఏ.వినతి.



**విజయవాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల హెల్త్ కార్డు పరిమితిని రెండు లక్షల నుంచి పది లక్షలకు పెంచవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ.పి.ఏం.పి.ఏ.) ఆధ్వర్యంలో పలు జర్నలిస్ట్ సంఘాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కోరింది. అదేవిధంగా హెల్త్ కార్డ్ సాఫ్ట్ వేర్ లో వస్తున్న సాంకేతిక సమస్యల వల్ల ప్రభుత్వం జీవో ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ అనేకమంది జర్నలిస్టులు హెల్త్ కార్డుల సమస్యను ఎదుర్కొంటున్నారని ఏ.పీ.ఎం.పీ.ఏ.రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పాస్వర్డ్ మీకు ఇస్తాము, మీరే అప్లోడ్ చేసుకోమని అధికారులు చెప్పడం వల్ల గ్రామీణ ప్రాంత జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా పలు కార్పొరేట్ హాస్పిటల్ లలో ఆరోగ్యశ్రీ కార్డులే కాక జర్నలిస్టుల హెల్త్ కార్డులను కూడా గుర్తించట్లేదని, తద్వారా ఎమర్జెన్సీ సర్వీస్ అవసరమైన జర్నలిస్టు మిత్రులు ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతుందని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత పది సంవత్సరాలు క్రితం ప్రభుత్వమే హెల్త్ కార్డుల ప్రాసెస్ పూర్తి చేసి, హెల్త్ కార్డులను స్వయంగా జర్నలిస్టులకు అంద చేసిందన్నారు. అదేవిధంగా, జర్నలిస్టు హెల్త్ కార్డు అప్లోడ్ లో సాంకేతికంగా వస్తున్న సమస్యలను పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వమే జర్నలిస్టుల హెల్త్ కార్డులను స్వయంగా అందించాలని జర్నలిస్ట్ నాయకులు మంత్రి కోరారు. జర్నలిస్ట్ నాయకుల విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన వైద్య మంత్రి రాష్ట్ర సమాచార శాఖ మంత్రి తో ఫోన్ లో మాట్లాడి జర్నలిస్ట్ హెల్త్ కార్డు పరిమితి రెండు లక్షల నుంచి పది లక్షలకు పెంచే విషయంలో కలసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్దామని మంత్రి కోరారు. అదేవిధంగా హెల్త్ కార్డు అప్లోడ్ లో వస్తున్న సాంకేతిక సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి జర్నలిస్ట్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చిన్న పత్రికల సంపాదకుల సంఘ అధ్యక్షులు కూర్మ ప్రసాద్ బాబు, రాష్ట్ర నాయకులు కే నమ్మయ్య, విజయవాడ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏవివి శ్రీనివాస్ రావు, ఏ.పీ.ఎం.పీ.ఏ. నాయకులు ఆర్. కోటేశ్వరరావు,నాగోతి శ్రీనివాస్ రావు,హేమంత్ ప్రకాష్ తదితర జర్నలిస్ట్ నాయకులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవి రేసులో బొడ్డు వేణుగోపాలరావు

● హైకమాండ్ ఆశీస్సులు కోసం నిరీక్షణ.



పెడన,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : నామినేటెడ్ పదవి రేసులో వున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చేనేత కులాల రాష్ట్ర సమన్వయకర్త బొడ్డు వేణుగోపాలరావు తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. మంగళవారం విడుదల చేసిన మొదటి లిస్టులో ఆయనకు స్థానం కల్పించలేదు. తర్వాత లిస్టు మీదనే ఆయన అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. మొత్తం 90 పదవులకు గాను 20 మాత్రమే ఇప్పుడు ప్రకటించారు.గతంలో ఆయన బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా కేవలం 6 నెలల పాటు పనిచేసి ఉన్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ గా ఆయనతో పాటు ఆయన భార్య కూడా వ్యవహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా మున్సిపల్ చైర్మన్ అయ్యి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టిలో పడ్డారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించక ముందు ఆయన శ్రేయస్సు కోరే పట్టణ ప్రముఖులతో సాధన కమిటీ అని ఒక కూటమి ఏర్పడింది ఆ కమిటీ ద్వారానే అనేక ప్రయత్నాలు చేసి చివరికి సఫలీకృతులయ్యారు. ప్రస్తుతం అలాంటిదేమీ లేదు గాని ప్రయత్నాలు మాత్రం వివిధ రూపాలలో జోరుగా చేస్తున్నారు. గత పురపాలక సంఘం ఎన్నికల్లో 7వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయిన తర్వాత పట్టణంలో పార్టీ నిస్తేజంగా గా మారిందనే చెప్పాలి. అయితే మొన్న మే నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణ స్థాయిలో 5700 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో పార్టీ పుంజు కోవడంతోపాటు నాయకులు కార్యకర్తల్లో కూడా ఉత్సాహం వెల్లివిరుస్తోంది. నామినేటెడ్ పదవి పొందటానికి ఈ పరిణామ క్రమం ఆయనకు ఉపయోగపడొచ్చు. (రాష్ట్రం మొత్తం ఇదే గాలి వీచింది కదా అంటే చెప్పేదేమీ లేదు ) పార్టీ అప్పజెప్పిన పనిని తూచా తప్పకుండా చేయడం ఆయన నైజం.నూజివీడులో పార్టీ పరిశీలకునిగా పనిచేసి అక్కడ పార్టీ గెలుపు కోసం తన వంతు సహకారం అందించారు. ఇది కూడా అధిష్టానం దృష్టిలో ఉంది. తనకు మద్దతుగా స్థానిక శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ తో పాటు మంత్రులు కొల్లు రవీంద్ర కేపీ సారధి ఇతర ఎమ్మెల్యేల నుంచి సంతకాల సేకరణ జరిపారు. అలాగే నామినేటెడ్ పదవులకు సంబంధించి ఇటీవల నిర్వహించిన ఐ.వి.ఆర్.ఎస్ సర్వే కూడా వేణుగోపాలరావుకు అనుకూలంగా ఉన్నట్లు సమాచారం. అధికారం ఉన్నా లేకున్నా నిత్యం అభివృద్ధి మంత్రం జపించే వేణుగోపాలరావుకు మరోసారి పదవీ ప్రాప్తి ఉందో లేదో చూద్దాం

# ఎమ్మెల్యే రాజప్ప ను మర్యాదపూర్వకంగా కలిసిన మరిడమ్మ దేవస్థానం సహాయ కమిషనర్ విజయలక్ష్మి



పెద్దాపురం,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం సహాయ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించి విజయలక్ష్మి సామర్లకోట మండలం అచ్చంపేట క్యాంపు కార్యాలయంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను,పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఇటీవల జరిగిన సాధారణ బదలీలో మండపల్లి దేవస్థానం నుండి పెద్దాపురం మరిడమ్మ దేవస్థానానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తులకు మెరుగైన సౌకర్యాలతో దర్శనాలు, ఉత్తమ సేవలో అందజేయాలని ఎమ్మెల్యే చినరాజప్ప సూచించారు.

# 32 సంవత్సరాలనుండి జైల్లో మగ్గుతున్న చలపతి, విజయ వర్ధన్‌రావు లను బేషరత్తుగా విడుదల చేయాలి - ప్రజా సంఘాల డిమాండ్



విజయవాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : 1993 సంవత్సరం లో జరిగిన చిలకలూ రిపేట బస్సు దహనం కేసులో జీవిత శిక్ష అనుభవిస్తున్న చలపతి విజయవర్ధన్ రావులను విడుదల చేయాలని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేస్తూ జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్ లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ పౌరహక్కుల సంఘం నాయకులు టి.ఆంజనేయులు మాట్లాడుతూ ముప్పై ఏళ్ల పాటు జైల్లో మగ్గిపోతున్న వారిని.. ఇప్పటికైనా విడుదల చేయాలి అన్నారు. ఘోరమైన నేరం జరిగింది. శిక్ష విధించారు.. ఇంత కాలం అనుభవించారు... మూడు జీవిత కాల శిక్షలు అనుభవించిన తర్వాత అయినా వారిని విడుదల చేయకపోవడం న్యాయం అనిపించుకోదన్నారు. జైళ్లు కరెక్షన్ సెంటర్లు కాబట్టి ముప్పై ఏళ్ల కాలం లో వారు ఖచ్చితంగా మారే ఉండాలి.. మారారు అని జైలు అధికారులే చెప్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు హైకోర్టు న్యాయవాది సురేష్ కుమార్. చలపతి విజయవర్ధన్ లు దళితులు పేద కుటుంబాలకి చెందిన వారు కనుక... వారు విడుదల కాలేక పోతున్నారని మానవహక్కుల సంఘం నాయకులు రోహిత్ అభిప్రాయపడ్డారు. 1999 లో దివంగత శాసన సభ్యులు పరిటాల రవి లక్ష్యం గా మద్దెలచెరువు సూరి ఏర్పాటు చేసిన లాండ్ మైన్ పేలి 26 మంది చనిపోయారని ఆ కేసులో నిందితులు అందరూ పదేళ్లు శిక్ష పూర్తి చేసుకుని విడుదల అయ్యారని ఖైదీల విడుదల సాధన సమితి నాయకుడు భరద్వాజ్ తెలిపారు. జూబ్లీహిల్స్ బాంబ్ బ్లాస్ట్ కేసులో నేరస్తులు పరిటాల రవి నిహత్య చేయాలలనే లక్ష్యం తో ఆ నేరం చేశారని, చిలకలూరిపేట బస్సు దహనం కేసులో నేరస్తుల లక్ష్యం బస్సు లో వారిని బెదిరించి దోపిడీ చేయడం తప్ప హత్య చేయడం కాదు అనీ వివరించారు. హత్యే లక్ష్యం గా నేరం చేసిన వారు రాజకీయ పలుకుబడితో కుల బలం తో విడుదల అయిపోతే.. కేవలం దోపిడీ లక్ష్యం గా చేసిన నేరం లో దొర్లిన పొరపాటు వల్ల ప్రయాణికుల ప్రాణాలు పోవడానికి కారణం అయిన చలపతి విజయవర్ధన్ లు పేద దళిత కుటుంబాల వారు కావడం వల్ల జైల్లో మగ్గి పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ జైళ్ళలో మగ్గి పోతున్న అరవై సంవత్సరాలు నిండిన పద్నాలుగు సంవత్సరాల శిక్ష పూర్తి చేసిన జీవిత ఖైదీల విడుదల లక్ష్యంగా కూడా పని చేయాల్సిన అవసరం ఉందని విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ సంఘానికి విజ్ఞప్తి చేశారు. చలపతి విజయవర్ధన్ రావుల విడుదల కేవలం వారు దళితులు కాబట్టి కోరడం లేదని ముప్పై రెండేళ్ల శిక్ష పూర్తి చేసిన నేరస్తులుగా చూసి మానవతా హృదయం తో స్పందించి కూటమి ప్రభుత్వం వారి విడుదల కు చొరవ చూపాలి అని దళిత నాయకులు దుర్గం సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. ప్రముఖ న్యాయవాది పిచ్చిక శ్రీనివాస్ తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడిన ఈ సభ అక్టోబర్ రెండో తేదిన గాంధీ జయంతి సందర్భంగా గుంటూరు లో బహిరంగ సభ నిర్వహించాలని తీర్మానం చేసింది.

# తిరుపతిలో ఎనస్తీషియా వైద్యుల 33 వ రాష్ట్ర సదస్సు

● రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్



విజయవాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీషియా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 33 వ వార్షిక సదస్సును తిరుపతిలో ఈ నెల 27,28, 29 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో విజయవాడలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఎనస్తీషియా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఎనస్తీషియా వైద్యుల సమస్యలు, వృత్తి పరంగా వారు ఎదుర్కొనే ఇబ్బందులు, ఆధునిక సాంకేతిక విధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు వర్క్ షాపు, రెండు, మూడు రోజుల్లో వివిధ అంశాలపై వైద్యులు చర్చించడం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ ఏడాది తిరుపతిలో 27, 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు దేశ, విదేశాల నుంచి 1,000 మందికి పైగా ఎనస్తీషియా వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, వందమందికి పైగా జాతీయ, అంతర్జాతీయ ఫ్యాకల్టీ సభ్యులు ఈ సదస్సులో పాల్గొంటున్నారన్నారు. ఈ సదస్సుకు జాతీయ అధ్యక్షులు డా. జేవీ దివేషియా, కార్యదర్శి డా. ఎస్ ఎస్ భజవా, ఐఆర్ సీఎఫ్ చైర్మన్ డా. ఎస్ఎస్వీ చక్రరావు, అకడమిక్ చైర్మన్ డా. ఎంవీ భీమేశ్వర్, నేషన ల్ మాజీ అధ్యక్షులు డా. కామేశ్వరరావు, డా. వి. కుచాలాబాబు, జీసీ మెంబర్ డా. రామకృష్ణా రెడ్డి, డా. కిరణ్, డా. ఆళ్ల ప్రశాంతి తదితరలు ఈ రాష్ట్ర సదస్సుకు హాజరవుతారని ఆయన తెలిపారు..

# స్వచ్ఛత హి సేవ 2024లో అగ్రస్థానంలో ఆంధ్ర ప్రదేశ

● స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు

● మెడికల్ క్యాంపుల నిర్వహణలో ప్రథమ స్థానం

● స్వచ్ఛంధ బాగస్వామ్యంలో ద్వితీయ స్థానం మన సొంతం



విజయవాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమం అమలులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా దూసుకుపోతుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మానేజింగ్ డైరెక్టర్ గంధం చంద్రుడు తెలిపారు. ఈనెల 17వ తేదీన పక్షం రోజుల కార్యక్రమంగా దేశ వ్యాప్తంగా దీనిని ఘనంగా ప్రారంభించగా, రాష్ట్రంలో స్వచ్ఛత పట్టణాలు, గ్రామలే ధ్యేయంగా చేపడుతున్న పనులు దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపాయన్నారు. స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత" ఇతివృత్తంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ఇక్కడి 123 పురపాలక సంఘాలు, అన్నీ గ్రామీణ ప్రాంతాలలో ఏకకాలంలో ప్రారంభించామన్నారు. సఫాయి మిత్ర సురక్ష కార్యక్రమంలో భాగంగా పారిశుద్య కార్మికుల కోసం ఆంధ్ర ప్రదేశ్ లో 76,730 మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేయగా, ఈ సంఖ్య దేశంలోనే పెద్దదిగా నిలిచిందన్నారు. ఈ విభాగంలో ఇప్పటి వరకు రాష్ట్రం ప్రథమ స్థానంలో కొనసాగుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృవీకరించిందన్నారు. తరువాతి స్థానాలలో వరుసగా తమిళనాడు (58,817), బీహార్ (42,415), మహారాష్ట్ర (29611), గుజరాత్ (20,808) మెడికల్ క్యాంపులతో నిలిచాయన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న విభాగంలో సైతం ఆంధ్రప్రదశ్ రెండో స్థానాన్ని దక్కించుకుందన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలకు ప్రత్యేకించి యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివస్తుండటం, స్వచ్ఛత పట్ల వారి నిబద్ధత చాటుతుందని గంధం చంద్రుడు తెలియజేశారు, ఆంధ్రప్రదేశ్ నుండి 25,82,348 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనగా మన రాష్ట్రం ద్వితీయ స్థానంలో నిలిచిందని, ప్రథమస్థానాన్ని 29,32,465 మందితో గుజరాత్ దక్కించుకుందన్నారు. 11,72,411 మందితో ఓడిస్సా, 10,87,297 మందితో మహారాష్ట్ర, 10,76,922 మంది భాగస్వామ్యంతో గుజరాత్ వరుసగా నిలిచియన్నారు. అక్టోబరు రెండవతేదీ గాంధీ జయంతితో కార్యక్రమం ముగియనుండగా, మరిన్ని రికార్డులు సాధించగలమన్న అశాభావాన్ని గంధం చంద్రుడు వ్యక్త పరిచారు.

# ఎంఈఓ -1 అసోసియేషన్ ప్రాతినిధ్యం పై స్పందించిన విద్యా శాఖ మంత్రి

● ఎంఈఓ-1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం హర్షం



విజయవాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : రాష్ట్రంలో పనిచేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు -1 ల సమస్యలపై విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ స్పందించి చర్యలు తీసుకోవడం హర్షణీయమని ఎంఈఓ -1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సామల పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 679 మంది ఎంఈఓ -1లు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై ఇటీవల వెలగపూడి సచివాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని తమ అసోసియేషన్ తరపున కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగిందన్నారు. తమ వినతిపై మంత్రి స్పందించి సంబంధిత ఉన్నతాధికారులకు తగిన చర్యల నివేదిక అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారని, అందులో భాగంగా మెమో నంబర్ 2547219 సర్వీసెస్/ఎ 1 /2024 ఉత్తర్వులను ప్రభుత్వ అదనపు కార్యదర్శి మల్లెపోగు భాస్కర్ విడుదల చేస్తూ, తనకు కాపీ పంపించారని సామల తెలిపారు. ఎంఈవో-1లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ ఇవ్వాలని, జీవో నంబర్ 89 ప్రకారం జాబ్ చార్ట్ విధులు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎంఈఓ కార్యాలయాలకు నిర్వహణ నిధులు (ఎమ్మార్సీ గ్రాంట్స్) విడుదల చేయాలని, ఎంఈవో-1ల విధి నిర్వహణకు వాహన సౌకర్యం కల్పించాలని, ఎంఈఓ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మాణం చేయాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ1 పోస్టులు భర్తీ చేయాలని మంత్రిని కోరామన్నారు. తమ సమస్యల పట్ల స్పందించిన విద్యా మంత్రి లోకేష్ కు ఎంఈవో-1 అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు రాష్ట్ర నాయకులు సామల సింహాచలం, బి రవి నాయక్ తెలిపారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో టిడిపి పెద్దలు



విస్సన్నపేట,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : స్థానిక మండలం లోని పుట్రేల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటా కరపత్రాలు అందిస్తూ స్టిక్కర్లు అంటించే కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు మండల కార్యదర్శి అరిగే శ్రీనివాసరావులు పాల్గొన్నారు. స్థానిక గ్రామానికి చెందిన మండల కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్రేల గ్రామంలో టిడిపికి అత్యధిక మెజార్టీ రావడానికి ప్రధాన కారణం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పైన ఉన్న నమ్మకమే అని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ పరంగా అందిస్తున్న పథకాలను వివరిస్తూ నాలుగు వార్డుల ప్రజలను కలిశామని ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) , రాయల సుబ్బారావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానం వద్దు

● రాష్ట్ర విద్యా విధానం కావాలి ఏఐఎస్ఏ డిమాండ్



విజయవాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం అనీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం వల్ల పూర్తిగా ఉన్నత విద్య నిర్వీర్యమైపోయిందని అదేవిధంగా డిగ్రీ కళాశాలలో విశ్వవిద్యాలయాలలో పూర్తిగా ప్రవేశాలు పడిపోయాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర విద్య విధానానికి వెళ్లాలి లేకపోతే రానున్న రోజుల్లో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అనేది అందని ద్రాక్ష వలె మిగిలిపోవడం జరుగుతుంది. ఇప్పటికే ఉన్నత విద్యలో జీవో నెంబర్ 77 వల్ల డిగ్రీ పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పూర్తిగా రియంబర్స్మెంట్ రద్దు కావడం వల్ల అనేకమంది పేద మధ్య తరగతి విద్యార్థులు లక్షలాది రూపాయలను అప్పు చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించడం జరుగుతుంది. కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఎందుకంటే కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యార్థులకు హామీ ఇచ్చి ఇప్పటికి హామీని నెరవేర్చడం లేదు ఇలా అయితే రానున్న రోజుల్లో మరింత ఉద్యమాలను ఉధృతం చేసి జీవో నెంబర్ 77ను రద్దు చేసేంతవరకు ఐసా పోరాటాలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా నూతన మెడికల్ కళాశాలలో సీట్లు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రాసిన వినతిని తక్షణమే రద్దు చేసుకొని మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ అన్ని హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక సమస్యలకు గురి కావడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రభుత్వ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మహేష్ అధ్యక్షులు శివ నాయకులు రాంబాబు ధనుష్ తదితరులు పాల్గొన్నారు అనంతరం పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ గారికి ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.

# ఉమ్మడి కృష్ణాజిల్లా బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక



నూజివీడు,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : నూజివీడు పట్టణంలోని విక్టోరియా టౌన్ హాల్ క్రీడా మైదానంలో బుధవారం హోరా హోరీగా ఉమ్మడి కృష్ణాజిల్లా బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం అండర్ 14,17 విభాగాలలో బాలికలు, బాలుర ఉమ్మడి కృష్ణాజిల్లా బాస్కెట్ బాల్ జట్లను ఎంపిక చేశారు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో ఈ జట్లు పాల్గొంటాయని సీనియర్ పీడీ, కోచ్ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ



మైలవరం,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : స్థానిక డాక్టర్ లకి రెడ్డి హని మిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రాంగణంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్ల రవి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు బుధవారం స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ చేశారు.పాఠశాలల్లో, కళాశాలల్లో, ఆరోగ్య కేంద్రాలలో, బస్టాండ్లలో, చెరువు లలో, కుంటల్లో ప్రజా సంచార ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించేటట్లు చేస్తానని వాలంటీర్ల చేత ప్రిన్సిపాల్ ప్రతిజ్ఞ చేయిం చారు. ఘన,ద్రవ,వ్యర్థ పదార్థాల నియంత్రణకు సంబంధించి వ్యర్థాల తగ్గింపు పునరుత్పాదక, పునర్వియోగ ము అనే సూత్రము అనుసరిస్తూ ఘన, ద్రవ,వ్యర్థ పదార్థాల నిర్వహణ సక్రమం గా చూస్తానని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ ప్రతిజ్ఞలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.ఫణి కుమార్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మేజర్ మన్నే స్వామి, ఎం.శ్రీనివాసరావు, టి. సాంబశివరావు, నారాయణరావు, వెంకటాద్రి, శ్యామ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నూజివీడు లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మించాలి

● ఏ.ఐ.ఎస్.ఏ. జిల్లా కార్యదర్శి గరిక అఖిల్



నూజివీడు,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : ఎంతో చరిత్ర కలిగిన నూజువీడు నియోజకవర్గ కేంద్రమైన చిన్న గాంధీ బొమ్మ దగ్గర ధర్నా నిర్వహిస్తూ గరిక అఖిల్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా డిగ్రీ కళాశాల లేక పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఘన చరిత్ర కలిగిన నూజివీడు గతంలో 14 మండలాలకు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న నూజివీడు పట్టణం కు వివిధ మండలాల నుంచి ఉన్నత విద్య అభ్యసించడానికి విద్యార్థులు వస్తున్నారు కానీ పట్టణంలో ఒకప్పుడు డి.ఏ.ఆర్ ఎయిడెడ్ కళాశాల అందుబాటులో ఉండేది కానీ గత ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయాల వలన ఎయిడెడ్ కళాశాల ప్రైవేటు కాలేజీగా రూపాంతరం చెందింది. కావున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలనీ ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ సెక్రటరీ గోపి, సాయి, ఐసా తది తర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్పీ బాలసుబ్రమణ్యంకి ఘన నివాళి



రాజాం,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : స్థానిక గ్యాస్ ఆఫీస్ వద్ద ప్రముఖ గాయకులు ఎస్పీ బాలసుబ్రమణ్యం 4వ వర్ధంతి బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఘంటసాల సంగీత కళాశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో రాజాం రెడ్ క్రాస్ స్థానిక బ్రాంచ్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రమణ్యం ఆఖరి క్షణాల్లో కూడా ఆయన పాట పాడి అనేకమందికి స్ఫూర్తి నింపిన ప్రదాత అన్నారు. స్నేహం కోసం ఇంటర్వ్యూలో స్నేహం చేసే ముందే ఆలోచించాలి తప్పు చేసిన తర్వాత చివరి వరకు స్నేహం కొనసాగించాలని ఆయన చెప్పిన మాటలు గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో ఘంటసాల సంగీత కళాశాల నిర్వాహకులు మంతపూడి ప్రసాదు , మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కార్యదర్శులు బివి అచ్యుత్ కుమార్, ఉల్లాకుల నీలకంటేశ్వర్ యాదవ్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పింకీ చైతన్యకుమార్, రోటరీ క్లబ్ కార్యదర్శి గట్టి పాపారావు, విశ్రాంతి ఉపాధ్యాయులు శాసపు సత్యనారాయణ, కళాకారులు జి ఆదినారాయణ, సిహెచ్ అప్పలరాజు, శారద, బంగారు దుర్గాప్రసాద్ , గోవింద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు మానవత తోడుగా ఉంటుంది : మారుబోయిన



హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ ద్వారా సిఏ ఇంటర్లో జాయిన్ అయ్యే విద్యార్థికి 25,000 రూపాయలు ఆర్థిక సహకారం మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయం లో బుదవారం అందించారు. మండవల్లి మండలం గన్నవరం గ్రామానికి చెందిన మందపాటి నాగరామాంజనేయులు కుమార్తె లక్ష్మీశరణ్య సీఏ ఫౌండేషన్ పూర్తి చేసి ఇంటర్లో జాయిన్ అయ్యేందుకు కోచింగ్ నిమిత్తం మానవతా సంస్థ నుండి 10,000 రూపాయలు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు 10,000 రూపాయలు, జెన్యావుల గాంధీ రావు 5,000 రూపాయలు మొత్తం 25,000 రూపాయలు లక్ష్మీ శరణ్య కు ఆమె తల్లికి అందించారు. ఈ కార్యక్రమంలో మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ గూడపాటి జయరామ చంద్రరావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అవిర్నేని వెంకట్రావ్, వేగిరెడ్డి సూర్యనారాయణ, కూరెళ్ల సుబ్బాచారి, జన్యావుల వెంకట సత్యనారాయణ, తాడి రంగారావు, చక్కా సుబ్బారావు, కొట్నాని రామచంద్రరావు, పి వి చలం, కె వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్,సునీత దంపతులకు ఘన సన్మానం

● ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం



మార్కాపురం,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) : 2009వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25 తేదీన జరుపుకుంటున్న సందర్భంగా మార్కాపురంలో ఫార్మసీలో పీహెచ్డీ చేసి జార్జ్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ కం ప్రొఫెసర్ గా శ్రీకాంత్ యాదవ్, ప్రొఫెసర్ ఇన్ ఫార్మాసిటికల్ కెమిస్ట్రీ గా సేవలు అందిస్తున్న సునీత దంపతులకు ఈరోజు మార్కాపురం బీసీ భవన్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఫార్మసిస్ట్ డే ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల కీలక పాత్రను గుర్తించి జరుపుకుంటున్నామనీ బీసీ రాష్ట్ర నేత పి.ఎల్.పి. యాదవ్ పేర్కొన్నారు. మార్కాపురం వంటి ప్రాంతంలో ఉంటూ ఫార్మసీలో డాక్టరేట్ పొందినటు వంటి దంపతులు ఇరువురు ఈ ప్రాంతానికి ఎంతో సేవలు అందిస్తున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ కొనియాడారు. జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ బీసీలలో ఉన్నతమైన స్థానంలో ఉన్నటువంటి వారందరినీ కూడా బీసీ భవన్ గుర్తించి గౌరవిస్తుందని తెలిపారు. ఈరోజు జరిగినటువంటి ఈ సన్మాన కార్యక్రమానికి బీసీ భవన్ కమిటీ అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్ ప్రధాన కార్యదర్శి ఆరు పురుషోత్తం, వంకేశ్వరమ్ శ్రీనివాస్,చక్రపాణి,ఉపాధ్యక్షులు జింక నరసింహారావు, సీనియర్ బీసీ నాయకులు డి ఆదాం సాహెబ్, కాటమరాజు దేవస్థాన కమిటీ బాధ్యులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్,గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జా రమణ గౌడ్,ఆర్టీసీ యాదవ సంఘం నాయకులు చేతుల శ్రీనివాస్ యాదవ్ పిన్నిక వెంకటేశ్వర్లు యాదవ్, బీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు తాళ్ల అల్లూరి కుమార్,పొట్టెండ్ల బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

■ పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ■ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**తొర్రూరు సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ)** ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, అనేకమంది దాతలు ముందుకు వచ్చి, పాఠశాలకు కావలసిన, వసతులకు సహాయ సహకారాలు అందించాలనిపాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో తొర్రూర్ పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, మండలంలోని చర్లపాలెం పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన 12 కంప్యూటర్ లను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, తొర్రూరు ప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కంప్యూటర్లపై అవగాహన కలిగి ఉండాలని కోరారు.కార్పొరేట్ స్థాయిలో కంప్యూటర్ నేర్పించేందుకు రెండు పాఠశాలలో 12 కంప్యూటర్ లను అందించి 850 మంది విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ పొందే విధంగా కృషి చేయడం అభినందనీయం అన్నారు. కృషిచేసిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశేటి కి విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఫణికుమార్ సింహాద్రి, ప్రముఖ వ్యాపారవేత్త, ఫౌండేషన్ సభ్యుడు అమూల్య రెడ్డి,ప్రముఖ ఆహార నిపుణులు ఉత్తర శ్రవణ్, ఫౌండేషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ వంశీ కచం,బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజర్ జిడ్డు సూర్య,టిపిసిసి మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి, నాగి రెడ్డి. మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# హైడ్రా బుల్డోజర్లకు అడ్డుగా నేను ఉంటాను - కేటీఆర్

-హైడ్రా పేరుతో రాష్ట్రంలో హైడ్రామా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - కేటీఆర్.- హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ ని తగ్గిస్తే... గుణపాఠం చెప్పడం తథ్యం - ఎమ్మెల్యే కృష్ణారావు.



**కూకట్ పల్లి,సెప్టెంబర్25 (వార్తాప్రభ):** శాంతి భద్రతల కాపాడే విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అని బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు.బుధవారం కూకట్ పల్లి నియజికవర్గం లో ఖాజా కుంట చెరువులో ఎస్టీపి లను మాజీ మంత్రులు మహమూద్ అలీ,సబితా ఇంద్రారెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్.ఎమ్మెల్యే లు మాధవరం కృష్ణారావు,మాగంటి గోపినాద్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కెపి వివేక్,కాలేరు యాదయ్య,ఎంఎల్సి శంభిపూర్ రాజు కార్పొరేటర్ల లో కలిసి సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,హైదరాబాద్ నగర ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించే ఉద్దేశ్యం తో 4000కోట్ల బడ్జెట్ తో భారతదేశం లో కాకుండా దక్షణ ఆసియా లొనే మొదటి వంద శాతం కలుషిత నీరు శుద్ధి చేసి 1276 ఎంఎల్డి(మిల్ల లీటర్ ఫర్ డే)స్వచ్ఛమైన నీటిని అందించే విషయంలో నగరంగా తీర్చి దిద్దేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 31 ఎస్టీపి లకుశ్రీకారం చుట్టుంది అన్నారు.ఒక కూకట్ పల్లి లొనే 350 కోట్ల వ్యయంతో నాలుగు చెరువులకు ఎస్టిపి లు మొదలు పెట్టన పనుల్లో పూర్తయిన రెండు ప్లాంట్లను సందర్శించడం జరిగింది మిగతా రెండు ప్లాంట్స్ పనులు పూర్తికాగానే మళ్లీ సందర్శిస్తామని తెలిపారు.ఇటీవల ఉప్పల్ లో రేవంత్ రెడ్డి ప్రారబించిన ఎస్టీపి ను తామే మొదలు పెట్టమన్నారు.గత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క కార్పొరేటర్ సీటు కూడా గెలవలెక పోయిందని ఎద్దేవా చేశారు.హైడ్రా పేరుతో ముఖ్యమంత్రి హైడ్రామా చేస్తున్నారని,మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ విధ్యరులు తమ పుస్తకాలను తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా గర్భిణీల కు మర్యాద ఇవ్వకుండా రోడ్డుపాలు చేస్తున్నారు.త్వరలో బాధిత కుటుంబాలను పరమర్శిస్తామని,పేదలను ఇబ్బంది పెడితే సహించేది లేదు అని హెచ్చరించారు.చీఫ్ జస్టిస్ ని పెద్దల కు,పేదలకు సమన్యాయం జరిగేలా వ్యవహరించాలి వేడుకున్నారు.ఎవ్వరికీ ఎలాంటి కష్టం వచ్చినా జూబ్లీహిల్స్ లో ఉన్న తమ కార్యాలయంలోకి వచ్చి బాధలు తమతో చెప్పుకోవచ్చు అని వివరించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ!!

■ ఉన్నత లక్ష్యంతో సాధన చేస్తే సక్సెస్ సొంతం ■ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ



**పెద్దవల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** ఉన్నత లక్ష్యంతో సాధన చేస్తే సక్సెస్ సొంతం అవుతుంది అని అన్నారు విన్నర్స్ పబ్లికేషన్స్ అధినేత అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ. ఈ మేరకు బుధవారం గోదావరిఖని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా కరెంట్ అఫైర్స్, గ్రూపు టు మరియు త్రీ, డి ఎస్ సి, టి.ఈ. టి. , పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షల పుస్తకాలను ఉచితంగా వారికి అందజేశారు హరికృష్ణ. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ కూడా ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి అని, కఠోరంగా సాధన చేయాలి అని తెలిపారు. పుస్తకం మంచి మిత్రుడు అని తెలిపారు. నేటి ఆధునిక, పోటీ ప్రపంచంలో స్కిల్స్ చాలా అవసరం అని సూచించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనకి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ పరిమళ, లైబ్రేరియన్ భారతి, దీపక్, సందేశ్, మధు, శ్రీధర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలి!!

■ కోర్టు చుట్టు కక్షిదారులు తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దు ■ రాజీ పడండి ప్రశాంతంగా జీవించండి ■ రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకొని కక్షిదారులు వ్యయ, ప్రయాసలు లేని న్యాయం పొందాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు బుధవారం సిపి కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేసి 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ వివరాలను వెల్లడించారు. భూ తగాదాలు, రెవెన్యూ, బ్యాంకులు, కుటుంబ తగాదాలు, కార్మిక, మోటారు ప్రమాద పరిహార ట్రిబ్యునల్, ఇన్సూరెన్స్, విద్యుత్, నీరు, టెలిఫోన్, యుటిలిటీ గొడవలు, రాజీపడ్డదగ్గ అన్ని క్రిమినల్ కేసులు, ట్రాఫిక్, మునిసిపల్ వివాదాలు వంటి వాటిపి పరిష్కరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కోర్టు చుట్టు కక్షిదారులు తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దు అని, రాజీ పడి ప్రశాంతంగా జీవించండి అని సూచించారు.

# బిజెపి శక్తిని సభ్యత్వంతో చాటుదాం!!

■ 35,36 బూత్‌లలో 300 మంది సభ్యత్వాలు పూర్తి ■ స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి ■ రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ రామగుండం: సెప్టెంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** బిజెపి శక్తిని సభ్యత్వం నమోదుతో నిలుపుదాం అని అన్నారు రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు బుధవారం రామగుండం నియోజకవర్గం లింగాపూర్ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుల సంధ్యారాణి హాజరై.... గ్రామ ప్రజలకు బిజెపి సభ్యత్వం అందించారు. ముందుగా పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...... 35,36 బూత్‌లలో 300 మంది సభ్యత్వాలు పూర్తి చేశామని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో 200 మంది సభ్యత్వాలు టార్గెట్ చేస్తూ నమోదు ప్రక్రియ చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి అని సూచించారు. సభ్యత్వ నమోదు అంశంపై నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుల సంతోష్, నరేష్, సతీష్, రాజయ్య, తిరుపతి, పాషా, రామస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వరూధిని విరహం పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25 (వార్తాప్రభ) :** అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్ర అనే ప్రబంధం నుండి తీసుకున్న వరూధిని ప్రవరాఖ్యుల ప్రణయ సన్నివేశాన్ని గేయ రూపంలో "వరూధిని విరహం" పేరున ప్రముఖ కవి పెసరు లింగారెడ్డి రచించిన ఈ పాటను ప్రముఖ జానపద గాయకులు శిరీష, బొడ్డు దిలీప్ లు ఆలపించగా ప్రవీణ్ కాయితోజు స్వరకల్పన చేసి చక్కటి సంగీతాన్ని అందించారు. ఈ జానపద గీతం పోస్టర్ ను ప్రముఖ ఆర్షకవి ఆచార్య మసన చెన్నప్ప చేతులమీదుగా గూగుల్ మీట్ వేదికగా బుధవారం ఆవిష్కరణ జరిగింది. కేరళ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న సుందరమైన ప్రాంతాల్లో పాటను చిత్రీకరించడం జరిగిందని. యూ ట్యూబ్ స్టార్స్ ప్రియా శర్మ, శ్రీకాంత్ నాయక్ వరూధిని - ప్రవరాఖ్యుల పాత్రలను పోషించి, తమ సహజ నటనతో ఆకట్టుకున్నారని, "మనం ఛానల్ " ద్వారా యూట్యూబ్ లో త్వరలో ఈ జానపద గీతం విడుదల కానుందని రచయిత పెసరు లింగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి పోరెడ్డి రంగయ్య అధ్యక్షత వహించగా మసన చెన్నప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ ఆత్మీయ అతిథి గా పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రచయిత పెసరు లింగారెడ్డితో పాటు మేడ్చల్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, సివి శ్రీనివాస్, శంకర్, పావని, ఈ పాటకోసం పనిచేసిన పలువురు సాంకేతిక నిపుణులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

## హైదరాబాద్

# రామలక్ష్మణులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జలగం ప్రసాద రావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, బడుగు బలహీన వర్గాల నాయకుడు, సింగరేణి కార్మిక నాయకుడు రామాలక్ష్మణులు ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. బుధవారం ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి జలగం ప్రసాద రావు పరామర్శించి, గుడివాడ రామాలక్ష్మణులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మరణం బలహీన వర్గాలకు, కార్మిక లోకానికి తీరని లోటన్నారు.. జలగం కుటుంబం తో ఆయనకు వ్యక్తిగత అనుబంధం వుండేదని, ఈ ప్రాంత అభివృద్ధి కి ఆనాడు సిఎం గా వున్న జలగం వెంగళారావు ద్వారా ఎన్నో నిధులు తెప్పించి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఇటువంటి సమయంలో ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట చింతల చెర్వు గెర్షోము , రవి, భాస్కర్, తదితరులు వున్నారు

# పదవీ విరమణ పొందిన మేనేజరుకు సన్మానం!!

■ జీఎం పనితీరు ఆదర్శనీయం, నడవడిక అభినందనీయం ■ బి.ఎం.ఎస్. కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** జీఎం పనితీరు ఆదర్శనీయం, నడవడిక అభినందనీయం అని హర్షం వ్యక్తం చేశారు బి.ఎం.ఎస్. కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య. ఈ మేరకు బుధవారం సింగరేణి కంపెనీలో 35 సంవత్సరాలు విధులు నిర్వర్తించి క్వాలిటీ జనరల్ మేనేజరుగా పదవీ విరమణ పొందిన వెంకటేశ్వరరావును బిఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... చిన్న పెద్ద అనే తేడా లేకుండా కార్మికులతో, ఉద్యోగులతో, సహచర ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటూ విధులలో కచ్చితత్వం ప్రదర్శించిన జీఎం మిగతా జీవితం సైతం ఆనందంగా గడపాలి అని ఆకాంక్షించారు. సమాన కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు గుండెబోయిన భూమయ్య, విశ్వనాథ్, చిగురు లక్ష్మణ్, నరేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామమంచి నేటి సహాయకులకు శిక్షణ తరగతులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, .మండలంలోగ్రామమంచి నేటి సహాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు డీపీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో సుజాతనగర్ మండలం పాత అంజనాపురం రైతువేదిక లో గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించి వారికి పాలు సూచనలు సలహాలు తెలిపారు అనంతరం సుజాతనగర్ గ్రామ పంచాయతీ వర్కర్లను హెల్త్ ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి ఎంపీ ఓ శ్రీనివాస్ కార్యదర్శులు పాల్గొన్నారు

# బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు జ్ఞాపికను అందజేసి ఏక్నాథ్ దుస్గే

**కూకట్ పల్లి,సెప్టెంబర్25 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర 3 బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను మర్యాదపూర్వక కలిసి తుల్జా భవాని మాత జ్ఞాపికను అందజేసిన తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దుస్గే. ఈ సందర్భంగా ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందళి సమజ్ సంఘం మాట్లాడుతూబీసీ జాబితాలో చేర్చాలని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చాలని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ గొందళి సమజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దుస్గే.సానుకూలంగా స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్,పి.సంజయ్, కే.ప్రభాకర్,జి.పవన్,జి. దత్తు,దత్తాత్రేయ,అభిషేక్, గొందళి సమసజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల బాలుర వసతి గృహంలో వసతులు కరువు

■ హాస్టల్ రూముల్లో ఫ్యాన్లు కరాబై నెల రోజులు గడిచినా పట్టించుకోని వార్డెన్ నిర్వాకం ■ హాస్టల్లో మరుగుదొడ్లు శుభ్రం లేకపోవడంతో ఆరుబయట మలమూత్ర విసర్జన చేస్తున్న పిల్లలు ■ పాఠశాల ప్రిన్సిపాల్ వార్డెన్ ను పలుమార్లు మందలించిన ఫలితం శూన్యం ■ వార్డెన్ స్థానికంగా లేకపోవడంతో అర్ధరాత్రి వరకు పిల్లలు రోడ్లపై తిరుగుతున్న తీరు ■ రాజీనామా లెటర్ ఇచ్చానంటూ నాటకం ఆడుతున్న వార్డెన్ ■ నాణ్యత లేని ఆహారం పెట్టడంతో అనారోగ్యానికి గురి అవుతున్న పిల్లలు ■ ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించి వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్న పిల్లల తల్లిదండ్రులు

**దంతాలపల్లి సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ)** దంతాలపల్లి మండల కేంద్రంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉన్న బాలుర వసతి గృహంలో వసతులు కరువయ్యాయి. గత నెల రోజులుగా హాస్టల్ రూముల్లో ఫ్యాన్లు పనిచేయకుండా పోయిన పట్టించుకోకపోవడంతో పిల్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు పాఠశాల ప్రిన్సిపాల్ వార్డెన్ ను మందలించిన ఫలితం శూన్యం కావడంతో చర్చనీ అంశంగా మారింది. ఎవరైనా ఈ అంశంపై ప్రశ్నిస్తే, జిల్లా కలెక్టర్ కి చెప్పుకో నాకేం కాదు అంటూ, వార్డెన్ పిల్లల్ని బెదిరిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యత లేని ఆహారం పెట్టడంతో పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని విశ్వసనీయ సమాచారం. వసతి గృహంలో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో దుర్వాసన రావడం మూలంగా పిల్లలు ఆరు బయట మలమూత్ర విసర్జన చేయడం విశేషం. ఇంత జరుగుతున్న వార్డెన్ తీరు చూస్తే "కంచ






చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా", తన ఈష్టారాజ్యంగా వ్యవహరించడంతో, పిల్లలు భయం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ డార్మెటరీ హాల్లో పైకప్పు రేకులు కావడంతో వర్షం వచ్చినప్పుడు వాన నీరు రూములో కురుస్తున్న పట్టించుకోని వార్డెన్ తీరు చూస్తుంటే, అతని బాధ్యత తీరు వర్ణాతీతంగా మారింది. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై స్పందించి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో, బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసి, వార్డెన్ తీరుపై విచారణ చేపట్టి, వార్డెన్ ను తొలగించాలని పిల్లలు పిల్లల తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే?

# ఎడిటోరియల్

## జగన్ కి బ్యాడ్ పీరియడ్ నడుస్తోందా ?

వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ జాతకాలను నమ్ముతారో లేదో తెలియదు కానీ ఆయన వర్తమాన రాజకీయం చూస్తే బ్యాడ్ పీరియడ్ నడుస్తోంది అనే అంటున్నారు. వైసీపీని ఆరు నెలల క్రితం వరకూ ఆహా ఓహో అన్న వారు జగన్ ని ఇంద్రుడు చంద్రుడు అన్న వారు కూడా చాలా సైలెంట్ గా హ్యాండ్ ఇచ్చేస్తున్నారు.తన వారు ఎవరో పరవారు ఎవరో కూడా తెలియనంత తేడాలో జగన్ ఉన్నారు. ఆయన పక్కనే ఉంటున్న వారు కూడా వైసీపీకి గుడ్ బై చెబుతున్నారు. ఇలా వెళ్ళిన వారు అంతా జగన్ మీదనే నిందలు వేస్తున్నారు. మరి వీరికి ఇన్నేళ్ళ పాటు నచ్చిన జగన్ ఇపుడు ఒక్కసారిగా ఎందుకు చెడ్డ అయిపోయారో అర్థం కావడం లేదు అని కూడా అంటున్నారు.జగన్ ఎపుడూ ఒకేలా ఉన్నారని ఆయన మారింది లేదని కూడా పక్కన ఉన్న వారూ సన్నిహితంగా ఉన్న వారూ చెబుతున్న మాట. ఆయన ఆదుకున్న వారు ఓడినా పదవులు ఇచ్చిన వారూ ఎక్కడో ఉన్నా కూడా అందలం ఎక్కించి పెద్దల సభకు పంపించి గౌరవించిన వారు ఇపుడు చాలా ఈజీగా వైసీపీ జెండాను పీకేస్తున్నారుదాంతో జగన్ ఎంపికలు తప్పా అన్న చర్చ కూడా వస్తుంది. సోషల్ ఇంజనీరింగ్ పేరుతో ఇచ్చిన పదవులు అందుకున్న వారూ దెబ్బేస్తున్నారు. అలాగే వీర విధేయులు తండ్రి వైఎస్సార్ కాలం నుంచి తన వెంట ఉన్న వారిని ఆదరించినా వారు కూడా వద్దు పార్టీ అని కష్టకాలంలో తప్పుకుంటున్నారు.మరి ఏ విధంగా జగన్ చేసినది తప్పు అన్న చర్చ కూడా వస్తోంది. సాధారణంగా పదవులు తీసుకున్న వారు పార్టీలో ఉంటారు. పోయిన వారే గేటు దాటుతారు. కానీ వైసీపీలో ముగ్గురు రాజ్యసభ సభ్యులు తమ పదవులు వదిలేసుకుని వెళ్ళిపోయారు. ఇక ఎమ్మెల్సీలూ కొందరు అదే రూట్లో ఉన్నారు.వీరి తీరే ఇలా ఉంటే మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేల సంగతి ఊహించగలమా అన్న చర్చ నడుస్తోంది. ఇదంతా జగన్ చేసుకున్నదేనా లేక రాజకీయమే అలా ఉందా అన్నది కూడా లోతైన చర్చ సాగుతోంది. జగన్ అయినా ఎవరు అయినా పదవులు ఇచ్చినంతవరకే. తీసుకున్న వారికే ఆ విధేయత పార్టీ పట్ల నిబద్ధత ఉండాలి అని అంటున్నారు. ఆ విషయంలో టీడీపీ బెటర్ అని అంటున్నారు.అక్కడా పార్టీ అయిదేళ్ల క్రితం ఘోరగా ఓడింది. కానీ ఎవరూ బయటకు పెద్దగా రాలేదు. దానికి కారణం చంద్రబాబు అనుసరించిన విధానమే అని అంటున్నారు. ఆయన నేతలకు అందుబాటులో ఉంటూ వారిలో కొత్త ఆశలను రేకెత్తిస్తూ ఉందిలే మంచి కాలం అని సర్ది చెబుతూ భరోసా ఇచ్చారు అని అంటున్నారు.వైసీపీలో చూస్తే పోయిన వారు పోనీయ్ అన్న విధానమే ఉంది తప్ప అధినేత పట్టించుకోవడం లేదు అన్న ఫిర్యాదు ఉంది. ఇది ఎంత వరకూ నిజమో తెలియదు కానీ వైసీపీలో ఉన్న వారిలో ఎక్కువ మందికి పార్టీ ఫిలాసఫీ వంటబట్టింది లేదు అని అంటున్నారు. అందుకే వారు ఎమోషనల్ బాండేజ్ ఏదీ లేకపోవడం వల్లనే ఫ్రీగా పార్టీని వీడుతున్నారు అని అంటున్నారు.ఇక మరో విషయం కూడా చర్చకు వస్తోంది. జగన్ మీద నమ్మకం తగ్గింది అని కూడా అంటున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మళ్లీ గెలుస్తుందా అన్నది కూడా డౌటు పెట్టుకునే ముందు చూపుతో నేతలు పార్టీని వీడుతున్నారు అని అంటున్నారు. ఏది ఏమైనా కాలం గొప్పది. అదే ఎవరిని అయినా మంచిగా చూపిస్తుంది. అది బాలేనపుడు ఇలాగే జరుగుతాయని అంటున్నారు. ఇపుడు వైసీపీకి జగన్ కి బ్యాడ్ పీరియడ్ నడుస్తోంది అని మంచి రోజులు మళ్లీ వస్తాయని ఆ పార్టీలో ఆశావహులు అంటున్న మాట. సో వెయిటింగ్ ఫార్ బెటర్ టైం అని భావించడమే అంటున్నారు

## క్షౌర వృత్తిదారుల ఉపాధిని దెబ్బతీయొద్దు




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఎన్నో సంవత్సరాల నుంచి క్షౌర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న తమ ఉపాధిని దెబ్బతీయవద్దని వృత్తిదారులు విజ్ఞప్తి చేశారు. కొండపల్లి నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఇతర రాష్ట్రాలకు చెందిన సెలూన్ షాపుల వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పెట్టుబడిదారులు కొండపల్లిలో సెలూన్ షాపులు ఏర్పాటు చేసి తమ ఉపాధిని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల పెట్టుబడిదారుల వల్ల తాము రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## పండిట్ దీన్ దయాళ్ ఆశయాలు సాధించాలి

- బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఆర్థికవేత్త, తత్వవేత్త, పాత్రికేయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గొల్లపూడి జాయుమర్ కాలనీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన లక్ష్యం.. మన సంకల్పం.. మన మార్గం అంత్యోదయ అన్నారు. అంత్యోదయ అంటే అందరి అభివృద్ధి అని, ఇది సాధించడమే మన లక్ష్యమని దీనదయాళ్ మాటలను గుర్తు చేస్తూ భారతీయ జనతా పార్టీకి ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవడం ఎంత ముఖ్యమో కాలనీ ప్రజలకు వివరించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ కో – కన్వీనర్ ఎం.వి.రాజేంద్ర కుమార్, ఎన్టీఆర్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సుఖవాసి లీలా శ్రీనివాస్, గొల్లపూడి మండల పార్టీ ప్రెసిడెంట్ తుమ్మల శ్రీ కుమార్, గొల్లపూడి మండల ప్రధాన కార్యదర్శి అల్లంశెట్టి పాండురంగారావు, ఎన్టీఆర్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు తమ్మినేని మాధురి, కీర్తి, భవాని, తిరుపతి నాయుడు, బెనర్జి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సుష్మా గౌడ్ ఫౌండేషన్ ద్వారా 11 మంది విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా రూ 1 లక్షా 10 వేలు పంపిణీ

### సుష్మా గౌడ్ ఫౌండేషన్ నిర్వాహకుల సామాజిక సేవలు ఎంతో ఆదర్శనీయం





**గుంటూరు టౌన్ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుష్మా గౌడ్ ఫౌండేషన్ సామాజిక సేవలు ఎంతో ఆదర్శనీయమని రాష్ట్ర,జిల్లాల గౌడ్ సంఘాల నాయకులు కొనియాడారు. 22 సంవత్సరాలుగా సామాజిక సేవల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి పేద బడుగు బలహీన వర్గాల గౌడ్ సాంఘియులకు వారు చేసిన చేవలు అనితర సాధ్యమని పలువురు వక్తలు అభినందించారు.సుష్మ గౌడ్ ఫౌండేషన్ కార్యాలయం లో సుష్మా గౌడ్ 22వ వర్ధంతి సందర్భంగా సంస్థ అధ్యక్షులు జల్లెడ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిరుపేద కుటుంబం నకు చెందిన ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్ లు.చదువుల్లో ప్రతిభ కనపరిచి ఉన్నత విద్యా అభ్యసించిన 11మంది విద్యార్థులకు ఆన్ లైన్ ద్వార రూ 1లక్షా 10,000 పంపించడం జరిగినది . అదేవిధంగా రాష్ట్రగౌడ సంఘ అధ్యక్షులుగా వాకా రాంగోపాల్ గౌడ్. గుంటూరు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తుళ్ళూరు శ్రీనివాసరావు ఎన్నిక కావడంతో సుష్మా గౌడ్ ఫౌండేషన్ తరపునా వారికి సన్మానం చేయడం జరిగినది . ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు సుష్మా ఫౌండేషన్ నిర్వాహకులపై ప్రశంసలు జల్లు కురిపించారు. 22 సంవత్సరాలుగా సుష్మా ఫౌండేషన్ నిర్వాహకులు జల్లెడ శ్రీనివాసరావు కుటుంభ సభ్యులు సేవలను అభినందించారు. కార్యక్రమం లో సంస్థ ఉపాధ్యక్షులు నాగ వెంకట శివ ప్రసాద్ గౌడ్ ప్రధానకార్యదర్శి జల్లెడ ఓంకారం, కోశాధికారి జల్లెడ జయసుస్మితారావు గౌడ్, కార్యదర్శి జల్లెడ సుష్మా రావు గౌడ్, సహ కార్య దర్శి హరిత గౌడ్, గీతా బందు సేవా ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ వీరంకి రంగారావు, రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి వేముల వెంకటాచలం, కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్టు ఫౌండర్ సెక్రటరీ బోబిళ్ళ వెంకటేశ్వరరావు, కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్టు ఫౌండర్ వైస్ చైర్మన్ పామార్తి సాంబశివరావు, గౌడ సేవా ట్రస్టు అధ్యక్షులు దాసరి వెంకట్రావు, గౌడ సేవా ట్రస్టు ఉపాధ్యక్షులు చెన్ను శ్రీనివాసా కుమార్, గుంటూరు అర్బన్ గౌడ సంఘం అధ్యక్షులు రావుల మణి గౌడ్, ప్రముఖ డాక్టరు శౌంఠి కిషోర్, మంగళగిరి తెలుగుదేశం నాయకులు తాత కోటయ్య,వాకా మాధవ్, వాకా సాంబశివరావు తది తరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ లో చిన్న షాపులు నమోదు కాలేదు ఆదుకోవాలి

- సీఎం చంద్రబాబు ను కోరిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు






**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్యూమరేషన్ లో ట్రేడ్ లైసెన్స్, లేబర్ లైసెన్స్, కమర్షియరల్ లైసెన్స్ లేని కారణంగా గ్రౌండ్ ఫ్లోర్ లోని చిన్న చిన్న కిరాణా షాపులు, బడ్డీ కొట్టులు నమోదు కాలేదని వారికి కూడా నష్టపరిహారం అందే విధంగా చూడాలని ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బుధవారం సి.ఎం చంద్రబాబు వరద బాధితులకు నష్టపరిహారం గా అందించే ఆర్థిక సాయం విడుదల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో వరద ముంపు ప్రాంతం లో ఎన్యూమరేషన్ సందర్భంగా నెలకొన్న సమస్యలు వుంటే చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపిలు, ఎమ్మెల్యేలను కోరారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ లైసెన్స్ లేని కారణంగా ఎన్యూమరేషన్ లో నమోదు కాక ఇబ్బంది పడుతున్న బాధితుల ఇబ్బందులను తెలియజేశారు. ఫిజికల్ వెరిఫికేషన్ చేసి వారి కూడా నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎం.పి.కేశినేని శివ నాథ్ అభ్యర్థనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించటమే కాకుండా ఎంపి కేశినేని శివనాథ్ చేసిన విజ్ఞప్తిని పరిశీలించాల్సిందిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన కి ఆదేశాలిచ్చారు.

## మేముసైతం అంటూ అప్పికట్ల వారి ఆధ్వర్యంలో 600 మంది వరద బాధితులకు చేయూత




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ ఎంపీ,స్వాతంత్ర్య సమర యోధులు అప్పికట్ల జోషఫ్ తనయులు ప్రజా సేవల్లో తండ్రి బాటలో పయనిస్తున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ,డివిజనులో ఇటీవల వచ్చిన వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు మేముసైతం అంటూ బుధవారం అప్పికట్ల జోషఫ్ హైస్కూలు ప్రాంగణంలో 600 మందికి నిత్యావసర సరుకులు,దుస్తులు పంపిణీ చేశారు.అప్పికట్ల జోషఫ్ తనయుడు,అప్పికట్ల భరత్ భూషణ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భరత్ భూషణ్, యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అప్పికట్ల జవహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ కే నాగుల్ మీరా మాట్లాడుతూ కనీవినీ ఎరుగని ఈ విపత్తు లో వరద బాధితులకు అండగా నిలిచిన అప్పికట్ల బ్రదర్స్ ని అభినందించారు. జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షులు షేక్ ఖాజా,తెదేపా సీనియర్ నాయకులు గుర్రం కొండా, నాగోతి రామారావు, తెదేపా నాయకురాలు యర్రంశెట్టి పద్మ కుమారి, టీడీపీ ఎస్ సి సెల్ నాయకురాలు వంగూరి కళ్యాణి, వంగూరి చంటి, వడ్డాది భగవాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## దసరా మహోత్సవాల ఏర్పాట్లపై ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్ష



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న దసరా మహోత్సవాల ఏర్పాట్లు ను బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమీషనర్ ఎస్. సత్యనారాయణ, ఆలయ ఈవో కె ఎస్ రామరావు , దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ జి వి ఆర్ శేఖర్, మరియు ఆలయ అధికారులతో సమావేశమై అత్యంత వైభవముగా నిర్వహించనున్న దసరా మహోత్సవముల 2024 ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మహామండపం 7 వ అంతస్థులోని కార్యాలయంలో ఆలయ అధికారులతో సమావేశమై కో–ఆర్డినేషన్ మీటింగ్ లో చర్చించిన ప్రకారం అన్ని విభాగముల వారు చేసిన ఏర్పాట్లపై సుదీర్ఘముగా చర్చించారు.ఇందులో భాగముగా ఘాట్ రోడ్ లో జరుగుచున్న రిటైనింగ్ వాల్ పనులు, క్యూ లైన్, షామియానా పనుల స్టేటస్, ఇంజినీరింగ్ పనుల మైల్ స్టోన్స్, కౌంటర్ల ఏర్పాటు మరియు నిర్వహణ, టికెట్ స్కానింగ్, వివిఐపి ల మూవ్మెంట్, టైమింగ్స్, వృద్ధులు, దివ్యాంగులకు సదుపాయములు, ఉభయదాతలకు వాహనములు మరియు ఇతర ఏర్పాట్లు, లైటింగ్ ఏర్పాట్లు పనుల స్టేటస్, కేశఖండన, స్నాన ఘాట్లు, దర్శనం, ప్రసాదం కౌంటర్లు, ఉచిత ప్రసాదం, అన్నదానం, సరిపడ స్టాక్ నిర్వహణ, సెక్యూరిటీ తదితర విషయాలు, మీడియా పాసులు, షాపుల నిర్వహణ, గత సంవత్సరం లో ఎదురైన ఇబ్బందులు, అధిగమించుటకు తీసుకున్న చర్యలు మరియు తదితర అంశముల గురించి సుదీర్ఘముగా చర్చించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసి, భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ప్రభుత్వం నకు మంచి పేరు వచ్చే లాగా, ఏర్పాటులలో ఎటువంటి అలసత్వం లేకుండా సకాలంలో పూర్తి చేసి భక్తులకు మంచిగా, త్వరిత గతిన అమ్మవారి దర్శనం అయ్యేలాగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజినీర్లు కె వి ఎస్ కోటేశ్వరరావు, వైకుంఠ రావు, లింగం రమ, డిఈఈ, ఏఈఈ లు, ఏఈఓ లు, పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక నాయకుకుల పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక నాయకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు సందర్భంగా కలరా హాస్పిటల్ వద్ద దీన దయాల్ నగర్ లో విగ్రహమునకు పూలమాలను వేసిన బీజేపీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్టిఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ చేతుల మీదుగా వారికి పూలమాలవేసి వారి చేతుల మీదగా మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎన్టిఆర్ జిల్లా ఇన్చార్జ్ రామ బ్రహ్మం మాట్లాడుతూ దీన దయాలు ఉపాధ్యాయ ఆశయాల కోసం పనిచేస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరూ కర్తవ్యంతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రెండు కలిపి ప్రజలకి సేవలు అందించే విధంగా ఉండాలని చెప్పి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర కోశాధికారి బలివాడ శివకుమార్ పట్నాయక్, జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి, ఎర్ర సునీత, వేరుకొండ ఉమాకాంత్ ,ఎర్ర రవి చౌదరి, సత్యనారాయణ , స్థానిక బిరం శ్రీనివాసరావు జనసేన నాయకులు రాంబాబు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా వందలాది మంది మహిళలకు చీరలు, బెడ్లు పంపిణీ చేశారు.

## ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి కి నివాళులు అర్పించిన కోగంటి సత్యం, తిరుపతి సురేష్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి దివంగత శ్రీమతి ప్రత్తిపాటి చిన్న నారాయణమ్మ సంతాప సభకి హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త, కోగంటి సత్యం, విజయవాడ నగర జనసేన పార్టీ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్ లు పాల్గొని నరాయణమ్మ కి ఘన నివాళులు అర్పించారు. ప్రత్తిపాటి పుల్లారావు తల్లి చిత్రపటానికి అంజలి ఘటించి పుల్లారావుకి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ , విజయవాడ జనసేన పార్టీ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్, మాజీ డిప్యూటీ మేయర్ ఫిలిప్స్ గ్రీటన్ . ప్రముఖ రంగస్థల నటుడు ముక్కామల శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

## క్యాన్సర్ బాధిత చిన్నారికి వై ఎన్ ఆర్ చారిటీస్ ఆపన్న హస్తం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారికి వైఎన్ఆర్ చారిటీస్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. మధురానగర్ లో నివాసముంటున్న చిన్నారి కీర్తన గత కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. నిరుపేద కుటుంబం అయిన తమకి సాయం అందించాలని వై ఎన్ ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ ను చిన్నారి కుటుంబ సభ్యులు సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించారు. బుధవారం పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి ) చేతుల మీదగా తాడిగడపలోని తమ కార్యాలయంలో రూ 50 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు,యలమంచిలి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థలో మహిళా భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ సయ్యద్ ఫర్హీన్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):–** మహిళలు పనిచేసే ప్రదేశాలలో వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ విద్యాధికారిని డాక్టర్ సయ్యద్ ఫర్హీన్. స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో బుధవారం నాడు మహిళా భద్రత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య వ్యాఖ్యాతగా డాక్టర్ ఫర్హీన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకి దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళాలు స్వేచ్ఛ గాబయట తిరగా లేకపోతున్నారని, మహిళల పట్ల ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పులు రావాలని కోరారు. మహిళలు పనిచేసే ప్రాంతాలలో ప్రత్యేక సదుపాయాలతో భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నేటి ఆధునిక యుగంలో దేశాభివృద్ధికి మహిళలు తమ వంతు కీలకపాత్ర పోషిస్తున్నారని, అటువంటి వారిని మరింతకు ప్రోత్సహించే విధంగా ప్రతి ఒక్కరు ప్రోత్సాహం అందించాలని తెలిపారు. అనంతరం డాక్టర్ ఫర్హీన్ ను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్, ప్రొఫెసర్ రవికుమార్, దీపారమణి, మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాముడూరులో రైతులకు అవగాహన



**చేజర్ల సెప్టెంబర్ 25 (వార్తాప్రభ)** రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉండేందుకు మాముడూరు సచివాలయంలో మండల వ్యవసాయ అధికారి శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బాలయ్య నాయుడు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయంపై లాభసాటిగా ఉండేందుకు పలు విషయాలను పలు రకాల పంటలు గూర్చి వివరించడం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాముడూరు గ్రామ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కనిగిరి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి దాతల దాతృత్వం ప్రశంసనీయం

■ డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి సెప్టెంబర్ 22 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పర్యవేక్షణలో సాగుతున్న అభివృద్ధి పనులకు లక్ష 25 వేల విరాళాలు బుధవారం డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల దాతృత్వంతో కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రి శరవేగంగా అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, నీలిశెట్టి అంజయ్య, ముత్తుముల రమణారెడ్డి, ఐ వి నారాయణ, చింతలపూడి తిరుపాలు, తమ్మనేని వెంకట్ రెడ్డి, అహ్మద్, భోగసముద్రం రామసుబ్బారెడ్డి, సూరసాని హజరత్ రెడ్డి, బత్తుల బాలయ్య, నాగార్జున, బేరి అంజిరెడ్డి విరాళాలు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు.

# బి సి లకు పెద్దపీట వేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

■ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా నియమితులైన బీసీ నాయకులు ■ మాజీ లోక్ సభ సభ్యులు కొనకళ్ళ నారాయణరావుకి శుభాకాంక్షలు ■ రాష్ట్ర పి డి టి బి సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్పీ శేషగిరిరావు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ గా బి సి నాయకులు,మాజీ లోక్ సభ సభ్యులు కొనకళ్ల నారాయణరావు ని నియమించడం ఎన్డీయే కూటమి ప్రభుత్వం బి సి లకు పెద్దపీట వేసిందనడానికి నిదర్శనమని,కొనకళ్ల ని నియమించడం అభినందనీయం అని ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పి శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే కొనకళ్ల కి ఆయన ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.అలాగేఏపీఎస్ఆర్టీసీ లో 46% కు పైగా బీసీ ఉద్యోగులు పనిచేయుచున్నారని, ఒక బీసీ నేతను చైర్మన్ గా కావడం సంస్థ అభివృద్ధికే కాకుండా, బీసీ సమస్యల పట్ల అవగాహన ఉన్న కొణకళ్ళ నారాయణ వల్ల బీసీ ఉద్యోగుల కు మేలు చేకూరుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఒక బిసి నాయకున్ని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా నియమించి మరొక్కసారి బీసీల పట్ల వారికి ఉన్న ప్రేమాభిమానాలను చూపిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# బాప్ రే..దేవరా..బ్లాక్ మార్కెట్టే..

టికెట్ ధర 800 రూ

అభిమానుల జేబులకు చిల్లులు పెడుతున్న థియేటర్ల యాజమాన్యాలు

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):**–దేవర చిత్రం సినిమా శుక్రవారం విడుదల కానుంది. భారీ అంచనాల నడుమ విడుదలవుతున్న ఈ చిత్రం టికెట్ ధరను పెంచేందుకు, అధిక షోలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే బ్లాక్ మార్కెట్ చేసి, అభిమానుల జేబులకు చిల్లులు పెట్టేందుకు ఇబ్రహీంపట్నం థియేటర్ల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి. హద్దు అదుపు లేకుండా అర్ధరాత్రి షోలకు ప్రయత్నాలు చేస్తున్నారు. అర్ధరాత్రి ఒంటి గంటకు షోకు టికెట్ ధర రూ.800 అంటే ఆశ్చర్యం కలగక మానదు. ఉదయం ఏడు గంటలకు మరో షోకు రూ.450 టికెట్ ధర పలుకుతోంది.టికెట్ థియేటర్ వద్ద దొరుకుతుందా అంటే దొరకదు.. ప్రైవేట్ వ్యక్తులకు టికెట్లు అప్పజెప్పి బ్లాక్ మార్కెట్ లో టికెట్లను విక్రయిస్తూ జేబులు నింపుకోవడానికి రంగంలోకి దిగారు. ప్రభుత్వం టికెట్ రేటును పెంచడంతో ఇబ్రహీంపట్నంలో టికెట్ ధర రూ.150–200 మాత్రమే ఉండాలి.. కానీ 500/800 అంటే ఏ స్థాయిలో దోపిడీ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా అధికార యంత్రాంగానికి తెలిసి జరుగుతుందా??? తెలియక జరుగుతుందో... తెలియక ప్రజలు సతమతమవుతున్నారు. ఇప్పుడు ఎలాగో బహిర్గతమైంది అడ్డుకుంటారా....!?? వత్తాసు పలికి నడుపుతారా..?? అధికారుల చేతుల్లోనే ఉంది.




# ఉచితంగా ఇసుక ఎక్కడ?

■ ఉచితమైతే ఈ కేసులు ఎందుకు?

■ ఇసుక అవసరాలు తీరేదెలా?

**రెడ్డిగూడెంసెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తాము కురిపించిన హామీల జడివాన లో ఉచిత ఇసుక కూడా ప్రధానమైనది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అనేది ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉండేది. కానీ అందులో కూడా అనేక రకాలుగా ఆరోపణలు రావడం, తాము వస్తే ఉచితంగా ఇసుక రవాణా చేస్తామని టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఎన్నికల ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజుల సంబరాలు ఘనంగా చేసుకుంటున్నప్పటికీ ఉచిత ఇసుక పై స్పష్టమైన విధానాన్ని అమలు చేయక పోవడంతో భవన నిర్మాణ కార్మికులు, లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఇటీవల కురిసిన వర్షాలకు రెడ్డిగూడెం మండల పరిధిలో గల వాగులు, సప్లై ఛానల్, పొలాలు, చెరువుల ముఖ ద్వారలలో పెద్ద ఎత్తున ఇసుక మేటలు కట్టి అందుబాటులో ఉంది. ఈ అందుబాటులో ఉన్న ఇసుక స్థానిక ప్రజలు తమ అవసరాల నిమిత్తం పలు రకాలుగా వాహనాల్లో తరలించుకుంటుంటే స్థానిక పోలీసు వారూ, రెవిన్యూ అధికారులు అనుమతుల పేరుతో ఇసుక తరలించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం, వేల రూపాయల జరిమానా విధిస్తూ ఉండటం, దాని ప్రభావం వలన భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోవడం, పనిలేని కారణంగా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుందని కొందరు భవన నిర్మాణ కార్మికులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. ప్రభుత్వమే ఇసుక ఉచితం అంటూఉంటే ప్రభుత్వంలో భాగమైన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఎందుకు కేసులు నమోదు చేస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగులు, వంకలు, చెరువుల ముఖ ద్వారాలు, వరి పొలాలు మొదలైన చోట్ల పెద్ద ఎత్తున వచ్చి చేరిన ఇసుక ను స్థానిక ప్రజలు ఉపయోగించుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉచితంగా ఎందుకు సహకరించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనుక అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని అందుబాటు లో ఉన్న ఇసుక ను ఉపయోగించుకునే అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఉచితాన్ని వ్యాపారంగా చేస్తున్న మాఫియా**

ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందించే విధానాన్ని వ్యాపారంగా మారుస్తూ వేలాది రూపాయలు దండుకునే పనిలో ఇసుక మాఫియా తయారైందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పాలసీని సొమ్ము చేసుకుని ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడం వల్ల ఉచిత ఇసుక అనేది దెబ్బతిన్న అవకాశం ఉందని కనుక అధికారులు, నాయకులు స్పందించి తగు చర్యలు తీసుకుని సరసమైన ధరకు ఇసుక లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా కనకదుర్గా నగర్, మెట్ల మార్గాలను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతవైనవాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన





వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్, తూర్పు జోన్ డి.సి.పి. గౌతమి షాలి, టెంపుల్ అధికారులతో కలిసి మల్లేశ్వర స్వామి టెంపుల్ మెట్ల మార్గం, కనకదుర్గనగర్, మల్లిఖార్జున పేట పరిసర ప్రాంతలను పరిశీలించి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి కలుగకుండా ఉండేందుకు తగు సూచనలు మరియు సలహాలను అధికారులకు అందించడం జరిగింది. అదేవిధంగా క్యూలైన్లను, దర్శనం అనంతరం భక్తులు వెళ్లు మార్గాలను పరిశీలించి, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు తూర్పు జోన్ డి.సి.పి. గౌతమి షాలి, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, దేవస్థాన ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ ద్వారా ఉత్తమ భవిష్యత్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్‌సీసీ విద్యార్థులకు ఉత్తమమైన భవిష్యత్ సొంతమవుతుందని 17 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ జీసీ పాండే అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో నూతన విద్యా సంవత్సరం ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి లెఫ్టినెంట్ కల్నల్ జీసీ పాండే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాతపరీక్ష, దేహధారుడ్య పరీక్షలు, రన్నింగ్, వంటి వివిధ అంశాల్లో పోటీలను నిర్వహించి ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీసీ పాండే మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగుతారన్నారు. అదే క్రమంలో వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు సైతం లభిస్తాయన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దటానికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మరో అతిథిగా హాజరైన హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ కేబీఎన్ కళాశాలలో అనేక దశాబ్దాలుగా ఎన్‌సీసీ విభాగం కొనసాగుతుందన్నారు. ఎంతో మంది విద్యార్థులను జాతీయ స్థాయిలో ఉన్నతంగా తీర్చిదిద్దిన చరిత్ర కళాశాల ఎన్‌సీసీ విభాగానికి ఉందన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ సుబేదార్ మేజర్ మహీందర్‌సింగ్, సుబేదార్ సురేష్‌చౌదరి, హవాల్దార్ నేత్ర తదితరులు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి తదితరులు పాల్గొనగా కార్యక్రమాన్ని ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేపీటీ విజయభాస్కర్ నిర్వహించారు.

# విద్యావంతులే ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్నారు

వెస్ట్ జోన్ ఏసీపీ ఎన్ దుర్గారావు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి )**సమాజంలో విద్యావంతులు మంచి అవగాహన కలిగిన వ్యక్తులే ఆన్‌లైన్ మోసాలకు అధికంగా గురవుతారని విజయవాడ వెస్ట్‌జోన్ ఏసీపీ ఎన్ దుర్గారావు అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కొత్తపేట పోలీసుస్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆన్‌లైన్ మోసాలపై అవగాహనా సదస్సును బుధవారం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ ఎన్ దుర్గారావు మాట్లాడుతూ ఇటీవల ఆన్‌లైన్ ద్వారా మోసాలకు గురవుతూ లక్షలాది రూపాయాలను పొగొట్టుకుంటున్నారని చెప్పారు. ఆన్‌లైన్‌లో లోన్లు అందించే యాప్‌లు, ఇతర బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన మోసాలు వంటివి అధికంగా జరుగుతున్నాయన్నారు ఏ బ్యాంకు వినియోగదారుడిని పాస్‌వర్డ్ లేదా ఆధార్, పాన్‌కార్డుల నెంబర్లు ఫోన్‌లో అడగవన్నారు. అలాగే మీకు తెలియని లింక్‌లు ఫోన్‌లు కనిపించినప్పుడు వాటిని క్లిక్ చేయకుండా ఉండాలన్నారు. యాప్ ద్వారా లోన్లు తీసుకొని పూర్తిగా చెల్లించినా ఇంకా అనేక రూపాల్లో వేదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఇటువంటి అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలన్నారు. విద్యావంతులైనా చిన్నపాటి అవగాహనాలోపంతో మోసాలకు గురవుతున్నారని వివరించారు. సైబర్ క్రైమ్ సీఐ పలివేల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో రిటైర్డ్ ఉద్యోగులు, మంచి అనుభవం కలిగిన విద్యావంతులు సైతం మోసాలకు గురికావటం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. చిన్నపాటి ఏమరపాటుతో పాటుగా ఆన్‌లైన్‌లో చేస్తున్న లావాదేవీలు అధికారికంగా జరుగుతున్న అంశాలను పరిశీలించకపోవటంతో మోసాలకు గురవుతున్నారని వివరించారు. ఇటీవల వారి దృష్టికి వచ్చిన పలు కేసుల వివరాలను వివరించి విద్యార్థులను చైతన్యవంతం చేశారు. కార్యక్రమంలో కొత్తపేట సీఐ చిన్నకొండలరావు, సైబర్ క్రైమ్ ఎస్ఐ పద్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతంజలిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.






# రాజవోలులో పొలం పిలుస్తుంది కార్యక్రమం





**అనుమసముద్రంపేట సెప్టెంబర్ 25 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలంలోని పెద్దబ్బీపురం రాజవోలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పేట మండల వ్యవసాయ అధికారిని రజిని మాట్లాడుతూ విత్తన శుద్ధి ఎరువుల యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ మిత్ర పురుగుల సంరక్షణ నాణ్యమైన ఆరోగ్యవంతమైన పంటలు పండించడానికి తీసుకోవలసిన చర్యలను వివరించారు ప్రకృతి వ్యవసాయం మొక్క ప్రాముఖ్యతను ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పి సుబ్బరాయుడు ఎంపీటీసీ సభ్యులు నీలం వీరయ్య ఏ ఈ ఓ చిరంజీవి వి ఏ ఏ విజయమ్మ మల్లికార్జున ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి 'బొర్రా' సేవలు మరువలేం

– ఏపీసీసీ మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):**– ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ సభ్యుడు బొర్రా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు మరువలేనివి ఏపీసీసీ మాజీ చీఫ్, ఆల్ ఇండియా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు అన్నారు. ఇటీవల కొండపల్లిలో మరణించిన బొర్రా వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద బుధవారం ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి చనమోలు వెంకట్రావు అనుచరుడిగా పేరు తెచ్చుకున్న బొర్రా వెంకటేశ్వరరావు తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగారన్నారు. కో – ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా, వైస్ ఎంపీపీగా, ఇన్ చార్జి ఎంపీపీగా, జడ్పీటీసీ సభ్యుడిగా మండల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్, ధనేకుల మురళీ మోహన్, మొవ్వా మోహన రావు, శ్రీనివాసరావు, పోతురాజు ఏసుదాసు, అక్కల నాగేంద్ర ప్రసాద్, పోతురాజు థామస్ పాల్, చెరుకు ఆనందరావు, ఉదయ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నవారి అభిలాష



వీరులే! నిశ్చయంగా
క్రమశిక్షణ ఉన్నవారు
బ్రతుకుతారు గొప్పగా
బాధ్యత కల్గినవారు
నిలుస్తారు స్ఫూర్తిగా
దేశభక్తి చాటువారు
వెలుగుతారు చుక్కగా
కన్నోళ్లను చూచువారు
ఎదుగుతారు మొక్కగా
సత్క్రియలు చేయువారు
మారుతారు దీవెనగా
వినయంగా ఉన్నవారు
విజేతలే!! నిజముగా

నీతిగా బ్రతికే వారు
ఉంటారు నిర్భయంగా
గుండెధైర్యమున్నవారు

–గద్వాల సోమన్న
9966414580

## ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం-రవి కుమార్



**జి.కొండూరు: సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ సహాయ సహకారాలతో జి.కొండూరు మండలా న్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని టీడీపీ మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య),లంక రామకృష్ణ వరప్రసాద్ లు పేర్కొన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కట్టుబడిపాలెం గ్రామం లో బుధవారం ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్య కర్తలు, ప్రభుత్వ సిబ్బంది పర్యటించారు ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి చంద్రన్న సర్కార్ వంద రోజుల్లో సాధించి న అభివృద్ధిపై ముద్రించిన ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను పంపిణీచేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో రవికుమార్ (వెంకయ్య), రామకృష్ణ వరప్రసాద్ మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్,సీఎం నారా చంద్రబాబునాయుడు వరదల్లోనే తిరుగుతూ ప్రజలకు విస్తృతమైన సేవ లు అందించారని పేర్కొన్నారు.రికార్డు స్థాయిలో వరద బాధితులను ఆదుకు న్నారని గుర్తు చేశారు.రానున్న ఐదేళ్లలో ప్రభుత్వం ఇరవై లక్షల ఉద్యో గావకాశా లు కల్పించ డమే లక్ష్యంగా పెట్టుకున్న ట్లు తెలిపారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించిన్నట్లు తెలిపారు.అనంతరం బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లు అందజేశారు.కోడూరు గ్రామానికి చెందిన సింహాద్రి రమేష్ కు.రూ 1,18, 881లు,చెరువు మాధవరం గ్రామానికి చెందిన మాలావతు నాగచైతన్య కు మంజూరైన రూ. 74,215 లు విలువగల చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మో హనరావు (గాంధీ), టీడీపీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, ఉ య్యూరు నరసింహారావు,బసవబో యిన రవి,బసవ బోయిన నాగేశ్వరరా వు,నెల్లూరు లీలా శ్రీనివాస్,పటాపంచల నరసింహారావు,దంతాల పూర్ణచంద్రరా వు,చెరువు మాధవరం గ్రామ సర్పంచ్ సరస్వతి,ఎన్డీఏ మహాకూటమి నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు 5న ధీరుబాయి అంబానీ క్విజ్ పోటీలు.



**రాజమహేంద్రవరం :సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)**రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కేజిడి6, కాకినాడ వారు గత 12 సంవత్సరాలుగా "రిలయన్స్ ధీరూభాయ్ అంబాని క్విజ్" పోటీలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ మరియు ప్రయివేటు ఉన్నత పాఠశాలలో 8,9 మరియు 10 వ తరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించుచున్నారు. ఈ సంవత్సరము 13వ క్విజ్ పోటీలు రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో డిసెంబరు 5 గురువారం మధ్యాహ్నం 2 గంటల నుండి నిర్వహించబడును. ఈ క్విజ్ పోటీలకు ప్రతి స్కూలు నుండి టీమ్కి ఇద్దరు చప్పున రెండు టీములును పంపించవచ్చు.పేర్లు నమోదు కొరకు ఫోన్ నెం. 0884-3577222 మరియు 6302223156 లలో సంప్రదించగలరు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల, సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో ఎంపి నిధులు 25 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శంకుస్థాపన చేశారు..బుధవారం రోజున రాయికల్ మండల మహితాపూర్ గ్రామంలో ఎంపి నిధులు 25 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీ52 కెనాల్ కు తొంబర్ రావు పేట్ వద్ద తూము ఏర్పాటు చేయగా 14 గ్రామాలకు సాగునీటి కొరత తీరుతుందని అన్నారు. రాయికల్ మండలం లో 7 చెక్ డ్యాం లు ఏర్పాటు చేయడంతో జలకళతో పాటు భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. అదే విధంగా మహితాపూర్ గ్రామానికి పల్లె దవాఖానా కూడా మంజూరు చేయటం జరిగిందని అన్నారు. నిండు వేసవిలో సైతం రాయికల్ పెద్ద చెరువులో పడవ లో తిరిగిన సందర్భం డీ52 తుమ్ ద్వారా సాధ్యం అయిందని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ త్వరితగతిన చొరవ తీసుకోవడం అభినందనీయం అని అన్నారు.

**ప్రకటన**

**మహారాజశ్రీ మచిలీపట్నం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**

I.A. No. 476/2022, I.A. No. 477, I.A. No. 478/2022 In O.S. No. 150/2000

Between :-

దొడ్డా మానషి మోహన్ దాస్ యిమ్మానియేల్ ... పిటీషనరు/వాది

And

దొడ్డ విద్యావతి మరి 14 మంది ... రెస్పాండెంట్లు/ప్రతివాద్లు

**12వ రెస్పాండెంటు :**

దొడ్డ జోయ్ విమల, W/o. (లేటు) ఆంథోని నిత్యానందరావు, క్రిస్టియన్, రిటైర్డ్ టీచర్, డోరు నెంబరు 4-2, జూబ్లీ విల్లా, సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం, కొత్తగూడెం.

13వ రెస్పాండెంటు :

దొడ్డ రత్న భూషణ్ రాయ్, S/o. (లేటు) ఆంథోని నిత్యానందరావు, క్రిస్టియన్, డోరు నెంబరు 4-2, జూబ్లీ విల్లా, సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం, కొత్తగూడెం.

14వ రెస్పాండెంటు :

దొడ్డ సుమన్ సుభాష్, S/o. (లేటు) ఆంథోని నిత్యానందరావు, క్రిస్టియన్, డోరు నెంబరు 4-2, జూబ్లీ విల్లా, సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం, కొత్తగూడెం.

15వ రెస్పాండెంటు :

దొడ్డ కరెన్ షారన్ శిల్ప, S/o. (లేటు) ఆంథోని నిత్యానందరావు, క్రిస్టియన్, డోరు నెంబరు 4-2, జూబ్లీ విల్లా, సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం, కొత్తగూడెం.

పై నెంబరులో పై అడ్రస్సు గల 12 to 15 రెస్పాండెంట్లుకు నోటీసు నిమిత్తం ది. 16-10-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై అడ్రస్సులు గల 12 to 15 రెస్పాండెంట్లు ది. 16-10-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 16-10-2024**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

**శిర్విశెట్టి నగధరనాథ్**

పిటీషనరు/వాది తరపున న్యాయవాది

మచిలీపట్నం.

20-09-2024

## ఎమ్మెల్యే కొలికపూడి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి -ఏపిఎంపీఏ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు

■ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపట్టిన నిరసన ర్యాలీ ■ బూతుల మంత్రులు, ఎమ్మెల్యే ల సంస్కృతి వల్లే వైసీపీ ప్రభుత్వం ఘోర పరాజయం పొందింది ■ జర్నలిస్టులకు మద్దతుగా వివిధ ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీ నేతలు



**తిరువూరు,సెప్టెంబర్ 25: (వార్తాప్రభ)** విలేకర్లపై అసభ్యకరమైన పదజాలాలతో దుర్భాషలాడిన తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బోసుబొమ్మ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున బుధవారం నిరసన ర్యాలీ ప్రదర్శించి బూతుల ఎమ్మెల్యే మాకొద్దంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలోని గోపాలపురం గ్రామం సమీపంలో పెద్ద ఎత్తున అక్రమంగా గ్రావెల్ రవాణా చేయడంతో ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో అక్రమ గ్రావెల్ తవ్వకాలపై వార్త ప్రచురించిన అ పత్రిక విలేకరుపై ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మంగళవారం ఉదయం స్థానిక బోసుబొమ్మ సెంటర్లో పేరుకు టాపీ మేస్త్రుల సమావేశం నిర్వహించి అసభ్యకరమైన పదజాలాలతో దుర్భాషలాడి, ఇంటికి వచ్చి దాడి చేస్తానని బెదిరించడమే కాకుండా, సాక్షాత్తు ఆయన దుర్భాషలాడి వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేయించడం హేయమైన చర్యని మండిపడ్డారు.. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారుధుల్లా పనిచేసే సమాజంలో మూల స్తంభాలైన విలేకర్లను బెదిరిస్తే ఇంక అక్రమాలను అరికట్టేదెవరని ప్రశ్నించారు... విలేకర్లు తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించాలి, లేక జర్నలిస్టుల సంఘాలకు తెలియజేసి ఖండించాలే తప్పా...సర్వసభ్య సమాజానికి సభ్యత నేర్పించాల్సిన ప్రజా ప్రతినిధి జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినేలా, సోయాన తానే దుశ్చర్యలకు పాల్పడటం దౌర్భాగ్యం అన్నారు. జర్నలిస్టుల హక్కులను కాళ్ళ రాసే హక్కు ఏ ఒక్కరికీ లేదన్నారు. తమపై దుర్భాషలాడి, బెదిరింపులకు పాల్పడిన కొలికపూడిపై పోలీసులు శాఖ వారు, పార్టీ అదిష్టానం తగు చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్, ఏఎస్సై లకు కొలికపూడి పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపిఎంపీఏ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు,ఉపాధ్యక్షుడు మరకాల గోపి, సహాయ కార్యదర్శి వీసం సురేష్, జర్నలిస్టుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

## వరద బాధితులపై బోండా ఉమా అనుచరుల దాడి హేయం

■ వైసీపీ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు ■ ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు



**విజయవాడ, సెప్టెంబర్ 25:(వార్తా ప్రభ ప్రతినిధి)** వరద బాధితులపై ఎమ్మెల్యే బోండా ఉమా అనుచరుల దాడి హేయమని వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. భారీ వర్షాలు, వరదలకు నగర ప్రజలు సర్వం కోల్పోయి జీవచ్ఛవాలుగా మిగిలారని.. అటువంటి వారిపై దాడికి తెగబడటం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు మాట్లాడే స్వేచ్ఛను కూడా కోల్పోయారని.. పశ్చిమ ప్రాంతంలో ఎన్యుమరేషన్ జరగలేదని రోడ్డెక్కిన భవానీపురం కరకట్టవాసులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారన్నారు. తాజాగా అజిత్ సింగ్ నగర్లో సాయం కోసం వెళ్లిన వ్యక్తిని స్తంభానికి కట్టేసి కొట్టిన ఘటన తీవ్రంగా కలిచివేసిందన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఓవైపు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్న తరుణంలో.. ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. ఎన్నుకున్న ప్రభుత్వమే తమ గోడు వినకపోతే.. ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని.. దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఉచిత ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమము

**గుంటూరు, సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్టూడెంట్స్, టీచర్స్, ఎడుకేటర్స్, పేరెంట్స్ (స్టెప్) ఆధ్వర్యంలో అక్టోబర్ 04,05,06 వ తేదీలలో ఉచిత ఉపాధ్యాయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని స్టెప్ సమన్వయ కర్తలు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ఏ ధర్మా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.హాహాహాహాహా విద్యార్థులలో వున్న మానసిక ,ప్రవర్తనా లోపాలను సరిచేసి వారిలో ఆత్మ విశ్వాసం నింపి తద్వారా వారిని మంచి పౌరులుగా తీర్చి దిద్దడానికి ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులు కావాలని అందుకోసమే ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని వీటిని తుళ్ళూరు మండలం నెక్కల్లు గ్రామంలో ఉన్న ధ్యాన మందిరంలో మూడు రోజుల పాటు జరుపుతామని ఇందులో పాల్గొనే ఉపాధ్యాయులకు ఉచిత వసతి, భోజనంలతో పాటు మెటీరియల్ మరియు సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని కావున ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే ఉపాధ్యాయులు ఈ నంబర్ 9030644440లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసిన్నారు

## ఆర్టీజీఎస్ సీఈఓ గా బాధ్యతలు స్వీకరించిన కె. దినేష్ కుమార్



**అమరావతి: సెప్టెంబర్ 25( వార్త ప్రభ )** రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) ఈసీఓగా ఐఏఎస్ అధికారి కె. దినేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఆయన బాధ్యతలు చేపట్టి ఆర్టీజీఎస్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా సేవలు అందించడంలో ఆర్టీజీఎస్ సిబ్బంది పనిచేయాలని తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదులను సత్వరం పరిష్కారమయ్యేలా చూడాలని సూచించారు. ఆర్టీజీఎస్ నుంచి ప్రభుత్వం ఆశిస్తున్న స్థాయిలో అత్యుత్తమ సేవలు అందించాలని సూచించారు. ఏపీ ఫైబర్ నెట్ (ఏపీఎస్ ఎఫ్ ఎల్) ఎండీగా ఉన్న దినేష్ కుమార్కు ఆర్టీజీఎస్ సీఈఓగా అధనపు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

**ప్రకటన**

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

O.S. No. 53/2021

Between :-

సమ్మెట వెంకట సత్య ప్రసాద్ ... వాది

And

అర్జా అజ్మత్ మరి 3 గురు ... ప్రతివాద్లు

**4వ ప్రతివాది :**

జోహర జీనత్, D/o. మహమ్మద్ మస్తాన్ హుస్సేన్, ముస్లిం, డోరు నెంబరు 30-181, మలకాపట్నం, మచిలీపట్నం, బందరు JCJC, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరులో పై అడ్రస్సు గల 4వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం ది. 18-10-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై అడ్రస్సు గల 4వ ప్రతివాది ది. 18-10-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 18-10-2024**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

**శిర్విశెట్టి నగధరనాథ్**

వాది తరపున న్యాయవాది

మచిలీపట్నం.

20-09-2024

## రాష్ట్రంలో భారతీయ తయారీ విదేశీ మద్యం (ఐఎంఎఫ్ఎల్) నిల్వలకు కొరత లేదు

### అందుబాటులో 20 రోజులకు సరిపడా నిల్వలు : అబ్కారీ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్

**విజయవాడ::సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ తయారీ విదేశీ మద్యంకు (ఐఎంఎఫ్ఎల్) ఎటువంటి కొరత లేదని అబ్కారీ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. వినియోగానికి అవసరమైన మేరకు నిల్వలు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు. సాధారణంగా 90,000 కేసుల ఐఎంఎఫ్ఎల్, 23,000 కేసుల బీరు రాష్ట్రంలో రోజువారీ సగటు వినియోగంగా ఉందని, ప్రస్తుతం ఉన్న నిల్వలు కనీసం 20 రోజుల వరకు సరిపోతాయని స్పష్టం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లిక్కర్ డిపోలలో 20 లక్షల కేసుల ఐఎంఎఫ్ఎల్, 5.6 లక్షల కేసుల బీర్ విక్రయానికి అందుబాటులో ఉందని నిషాంత్ కుమార్ వివరించారు. విభిన్న అవుట్ లెట్ ల పరంగా 6.93 లక్షల కేసుల ఐఎంఎఫ్ఎల్ సిద్దంగా ఉందని, పూర్వపు సగటు వినియోగాన్ని పరిగణన లోకి తీసుకుంటే ఈ నిల్వ 9 రోజులు సరిపోతుందని పేర్కొన్నారు. కేవలం వరదల కారణంగా తగిన నిల్వ సామర్థ్యం లేక విజయవాడ నగరంలోని కొన్ని అవుట్ లెట్లతో మాత్రమే నిల్వలు తగ్గుముఖం పట్టాయని నిషాంత్ కుమార్ వివరించారు. గత సంవత్సరం సెప్టెంబరు నెలలో విక్రయాల విలువ 2487 కోట్లుగా ఉంది.




## మాదిగల మేలుకొలుపు యాత్ర కర పత్రం ఆవిష్కరించిన. డా. పిడమర్తి రవి



**కూకట్ పల్లి,సెప్టెంబర్25 (వార్తాప్రభ):**ఈ నెల 27, 28 మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్,సోమవారం, మంగళవారం నల్గొండ, ఖమ్మం, వరంగల్ లో ఈ యాత్ర జరుగున్నట్లు తెలంగాణ మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమానికి మాదిగలు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలనీ కోరారు.

## 'ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన" సబిత



**అడ్డగూడూరు: సెప్టెంబర్ 25( వార్త ప్రభ )** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల విద్యాశాఖ అధికారిగా సబిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంఈఓ బాధ్యత స్వీకరించిన సబితను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంఎస్ రాజవర్ధన్ రెడ్డి, సత్తమ్మ,పద్మ, ఎల్ డిఏ క్రాంతి కుమార్, ఐఈఆర్పి షాజహాన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ప్రమాద భీమా కింద రూ.20 లక్షల ఎస్ బీ ఐ సాయం




**మల్కాజిగిరి :సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఏడాదికి రూ. 1000 చొప్పున వ్యక్తిగత ప్రమాద భీమా చెల్లించిన విష్ణు సాయి కి వెస్ట్ మల్కాజిగిరి ఎస్ బీ ఐ బ్యాంకు శాఖలో బుధవారం రూ. 20లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందిన విష్ణు సాయి కి అంద చేశారు. ఈ కార్యక్రమం లో చీఫ్ మేనేజర్ నాగేష్, ఉమా కాంత్, రవి కిరణ్, సాయి లత, ఏవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల దుస్తులు పంపిణీ.



**కంకిపాడు సెప్టెంబర్ 25 (వార్తా ప్రభ,ప్రతినిధి)**మండలంలోని పునాదిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఆటల పోటీల్లో పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు కీర్తన ట్యుటోరియల్స్ అధినేత చంద్రశేఖర్ నాయుడు ఆర్థిక సౌజన్యంతో అందజేసిన దుస్తులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో నైపుణ్యం సాధించాలని, చెడు వ్యసనాలకి బానిసలు కాకుండా ఎంచుకున్న లక్ష్యంపై దృష్టి సాధించి విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి కే సుధారాణి, ఉపాధ్యాయులు హరి గోపాల్, ఎల్. దుర్గాప్రసాద్, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చాట్రాయి బైక్ దొంగ అరెస్ట్

**నూజివీడు, సెప్టెంబర్ 25:(వార్తా ప్రభ,ప్రతినిధి)**చాట్రాయిలో ఇటీవల బైకులు చోరీ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు నూజివీడు రూరల్ సీఐ కె. రామకృష్ణ తెలిపారు. చాట్రాయిలో ఆయన బుధవారం మాట్లాడుతూ.. సాధారణ వాహన తనిఖీలలో భాగంగా చోరీ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి రూ. 5లక్షల విలువ చేసే పన్నెండు మోటార్ సైకిళ్లు, చోరీకి వినియోగించిన మరో బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు.



# లడ్డు పేరుతో ప్రజల మనోభావాలతో ఆడుకోవడం సరికాదు

● సూర్యదేవర నాగేశ్వరరావు వర్ధంతి సభలో వక్తలు



**నందిగామ, సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** లడ్డు పేరుతో ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దని స్వార్థ రాజకీయాల కోసం తెలుగుదేశం వైసీపీ పార్టీలు ప్రజల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని 100 రోజుల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఏమొరిగిందో చెప్పాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం చంద్ర రాజేశ్వరరావు భవన్లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులుఆదర్శ కమ్యూనిస్టు సూర్యదేవర నాగేశ్వరరావు తొమ్మిదవ వర్ధంతి సభలో పలువరు వత్తులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నందిగామ పాత బస్టాండ్ సెంటర్ చౌదరి హొటల్ నుంచి మెయిన్ బజార్, గాంధీ సెంటర్, విజయ టాకీస్, సీఎం రోడ్డు మీదుగా రైతు పేట సూర్యదేవర నాగేశ్వరరావు గారి విగ్రహం వరకు కార్యకర్తలు ఎర్రజెండాలు చేత బూని ప్రదర్శన నిర్వహించి సూర్యదేవర నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు వల్లం కొండ బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ వందరోజుల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఏమి లబ్ధి చేకూరిందో చెప్పాలని డిమాండ్ చేశారు.వరద కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని నష్టపోయిన ప్రతి కుటుంబానికి 50వేల రూపాయలతో పాటుగా ప్రతి ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లింపులు చేయాలని అన్నారు. సూర్యదేవర నాగేశ్వరరావు స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని స్థానిక సమస్యలను గుర్తించి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఒకటి నుండి నాలుగో తేదీ వరకు జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల సందర్భంగా ప్రతి శాఖలో వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు , సిపిఐ సీనియర్ నాయకులు వీరులపాడు ఎంపీటీసీ ఎం ప్రకాష్ రావు, సిపి ఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి ,సూర్యదేవర కవిత, ఏపిడబ్ల్యుజే నాయకులు చావా రవి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్, నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, సీనియర్ నాయకులు మన్నెం నారాయణరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు సిపిఐ మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, గులాం హుస్సేన్, వాసిరెడ్డి రాధాకృష్ణమూర్తి, పొల్నిడి నాగభూషణం, లతోపాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు, ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు నజీర్ విప్లవ గీతాలు ఆలపించడం జరిగింది.

# స్వచ్ఛ బెజవాడ అందరి లక్ష్యం కావాలి

● బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ జి. సమరం పిలుపు ● విద్యార్థులకు వ్యాసరచనపోటీలు ● స్వచ్ఛభారత్ పై నగరంలో ర్యాలీ




**విజయవాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచితేనే మనిషి జీవన ప్రమాణాలు పెరుగుతాయని స్వచ్ఛభారత్ విజయవాడ నగరపాలక సంస్థ బ్రాండ్ అంబాసిడర్,రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి. సమరం అభిప్రాయపడ్డారు. ప్రతి మనిషి తాను పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రతగా ఉంచడానికి కొంత సమయాన్ని కేటాయించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విజయవాడలోని నాస్తిక కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా ,విజయ-వాడ నగరపాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో "స్వచ్ఛభారత్ వైపు స్వచ్ఛమైన అడుగు" అనే అంశం పైన వ్యాసరచన పోటీలు జరిగాయి . ఈ పోటీలను ప్రారంభిస్తూ డాక్టర్ జి. సమరం మాట్లాడారు. మహాత్మా గాంధీ కేవలం రాజకీయ స్వతంత్రాన్ని కాకుండా స్వచ్ఛమైన భారతదేశం, దాని అభివృద్ధిని కూడా కాంక్షించారని డాక్టర్ సమరం పేర్కొన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ దానిద్వారా స్వచ్ఛభారత్ ను సాధించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరంలో 100 గంటలు ,ప్రతి వారానికి రెండు గంటలు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా ప్రతి వ్యక్తి ముందుకు నడవాలని ఆయన కోరారు. పరిసరాలను అశుభ్రపరచను, వేరే వారిని అశుభ్రం చేయనివ్వనని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా పరిశుభ్రత కనిపిస్తుంది ...అంటే దానికి కారణం ఆదేశ ప్రజలు దాన్ని పరిశుభ్రంగా ఉంచుతారని, ఇతరులను అపరిశుభ్రత చేయకుండా కాపాడుతారని ఆయన తెలియజేశారు. ఈ విషయంలో ప్రతి వ్యక్తి వీధి వీధికి గ్రామ గ్రామానికి స్వచ్ఛ ఆంధ్ర మిషన్ ద్వారా స్వచ్ఛ భారత్ మిషన్ కోసం ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈరోజు నుండి తనతో పాటు 100 మందితో పరిశుభ్రత కోసం 100 గంటల సమయాన్ని కేటాయించేటట్లు కృషి చేస్తానని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. వ్యాసరచన పోటీల్లో నగరంలోని వివిధ కాలేజీలు, హైస్కూల్ లకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తెలుగు ,ఇంగ్లీష్, హిందీ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు సాధించిన వారితో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా సర్టిఫికెట్లు ఇస్తామని డాక్టర్ సమరం పేర్కొన్నారు. అక్టోబర్ ఒకటో తేదీన నిర్వహించే కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర చేతులమీదుగా సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ సమరం తెలియజేశారు .ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నియంత, జి ,రమ్మీ, రెడ్ క్రాస్ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... నేలకు వేలాడుతున్న విద్యుత్ తీగలు




**చంద్రగిరి,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** నరశింగాపురం పంచాయితీ యాదవ వీధి లో విద్యుత్ తీగలు వల్ల ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొని ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. నరిశింగాపురం పంచాయతీ లో వ్యవసాయ భూములకు, బోర్లు వేయాలన్న, దుక్కి దున్నే వరి కోసే ట్రాక్టర్లు వెళ్లాలన్న, రైతులు పశువుల కోసం ట్రాక్టర్ల గుండా గడ్డి తీసుకువెళ్లాలన్నా, గ్రామంలో దేవుడు ఊరేగింపులు చేసుకోవాలన్న ఈ కరెంటు తీగలు వల్ల ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొని ఉన్నదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పగటిపూట అయితే ఆ వీధిలో ఉన్న స్థానికులు వచ్చి వెళ్లే ట్రాక్టర్లకు ,బోరు లారీలకు, టిప్పర్లకు, వరి కోసి దుక్కి దున్నే ట్రాక్టర్లకుజాగ్రత్తగా తెలిపేవారు. అదే రాత్రి సమయాల్లో ఇలాంటి పెద్ద పెద్ద వాహనాలు వస్తే విద్యుత్ తీగలు తెగి ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని, అందువల్ల సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకుని ప్రమాదం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని విద్యుత్ స్తంభాలు రోడ్డుకు ఉత్తర భాగమున ఉన్నాయని, ఒక విద్యుత్ స్తంభం మాత్రం ఆ వీధిలోనే ఆర్ ఆర్ గార్డెన్స్ దగ్గరగాఉన్న విద్యుత్ స్తంభం నుండి రోడ్డు కుదక్షిణ వైపు ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభంకు ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలు క్రిందికి వేలాడుతున్నాయి. ఆ ఒక్క పోలు ను రోడ్డుకు ఉత్తరం సైడ్ ఏర్పాటు చేసినచో ప్రమాదం జరగకుండా ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలి




**నందిగామ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని లింగాలపాడు గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్,ఎంపీపీ స్కూళ్ల వద్ద 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ గోపాల్ ధర్నా చేశారు. ఎటువంటి నోటీసులు గాని ఏ కారణంతో తీసేస్తున్నామని గాని చెప్పకుండా విధులకు మీరు రావద్దు వేరే వాళ్ళని తీసుకున్నాం అని బయటికి నెట్టేశారన్నారు.ప్రభుత్వం బిల్లులు పెండింగ్ లో ఉంచిన అప్పులు తీసుకొచ్చి మరి పిల్లలకి మంచి భోజనం వండి పెడతున్నారు. ఈ పని చేసిది అంతా దళితులే అని అన్నారు.లింగాలపాడు లో మొత్తం తొమ్మిది మందిని తొలగించారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే జిల్లావ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్. వెంకటేష్,ఖాజ,మధ్యాహ్నం భోజనం వర్కర్ సీనియర్ నాయకులు వేల్పుల ఏసోబు,కళావతి, సత్యవతి తొలగించిన కార్మికులు మరియు పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** సత్యసాయి సేవా సంస్థలు, విద్యావిభాగం, ఆంధ్ర ప్రదేశ్ వారు తలపెట్టిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు 26 వ తేదీ గురువారం నిర్వహిస్తున్నారు .గన్నవరం నియోజకవర్గం వ్యాప్తంగా హనుమాన్ జంక్షన్ శ్రీ సత్యసాయి సేవా సమితి మరియు సమితి పరిధిలోని గన్నవరం పెదవుటుపల్లి మరియు కోడూరుపాడు భజన మండల ల ద్వారా గన్నవరం నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కాలేజీల నుండి సుమారు రెండువేల మంది పైగా విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొనచున్నారు .ఇంగ్లీషు మరియు తెలుగు మాధ్యమాలలో పరీక్ష జరుగును. హై స్కూల్ విద్యార్థులకు భగవంతుడు ఒక్కడే నా నిజమైన స్నేహితుడు (గాడ్ ఇస్ ద ఓన్లీ ట్రూ ఫ్రెండ్ )కాలేజీ విద్యార్థులకు ఇచ్చుట క్షమించుట అను లక్షణములు అసలైన మానవత్వం నకు ప్రతీకలు (గివింగ్ అండ్ ఫర్ గివింగ్ మేక్ వన్ ఏ రియల్ హ్యూమన్ బీయింగ్ ).కృష్ణా జిల్లా మొత్తం సుమారు పదివేల మంది పైగా విద్యార్థులు ఈ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో పాల్గొనచున్నారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా మాకు సహకరించినటువంటి అనేక ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలకు బెక్కం వేంకటేశ్వరరావు ధన్యవాదములు తెలియజేశారు. పాటశాల స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

# ముగిసిన వినాయక నిమజ్జనం ఊరేగింపు



**విస్సన్నపేట,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సానం స్ట్రీట్ వినాయక పూజల కార్యక్రమం అనంతరం భక్తులు నిమజ్జనం సందర్భంగా బుధవారం సాయంత్రం భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువత డిజె మ్యూజిక్ మధ్య నృత్యాలు నైనానందకారంగా చేశారు.

# లోచర్ల పరమేశ్వర్ కుటుంబానికి బంటుమిల్లి పాత్రికేయుల, పలు పార్టీల నేతల పరామర్శ ...



**కృత్తివెన్ను,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** ఇటీవల హైదరాబాద్ నుంచి మునిపేడ వస్తూ మచిలీపట్నం దగ్గర రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి అసువులు బాసిన కృత్తివెన్ను సీనియర్ రిపోర్టార్ కడపాల నాగ ఈశ్వర్ మేనల్లుడు లోచర్ల పరమేశ్వర్ రావు కుటుంబ సభ్యులను బుధవారం బంటుమిల్లి మండల పాత్రికేయులు ఎం కే చింతయ్య, వక్కపాటి శివ ప్రసాద్, గుద్దటి శ్రీనివాస రావు ( బొమ్మ ), ముత్యాల రవికుమార్, కొమ్మలపాటి రవి కృత్తివెన్ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూనసాని వెంకటేశ్వరరావు ( బాబీ ), జనసేన మండల అధ్యక్షులు పాశం నాగమల్లేశ్వ రావు, వివిధ పార్టీల నాయకులు బద్రి, వాసు, పుప్పాల చిన్న తదితరులు పరామర్శించి, ధైర్యం చెప్పారు. పరమేశ్వర్ రావు చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.......

# ఇది మంచి ప్రభుత్వం పోస్టర్ , స్టిక్కర్ ఆవిష్కరణ





**రౌతులపూడి,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "ఇది మంచి ప్రభుత్వం" పేరిట నిర్వహిస్తున్న సమావేశాలలో భాగంగా బుధవారం రౌతులపూడి (మండలం) సాంబశివ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన "ప్రజా వేదిక " కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు.ఎన్ డిఏ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే "ఇది మంచి ప్రభుత్వం" పోస్టర్, స్టిక్కర్ లను ఆవిష్కరించారు. అనంతరం ఎన్డీయే కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాలలో గల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.ప్రజల నుండి వినతులు స్వీకరించి, వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకొంటామని,వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, మండల అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆలయంలో శుద్ధి



**ఆగిరిపల్లి,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** అడ్డ రోడ్డు లోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ శుద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు నేతృత్వంలో ఆగిరిపల్లి మండల జనసైనికులు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన తిరుమల తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి వినియోగించి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారే ఎవరైనా శిక్ష అనుభవించాలని,జనసేన నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ముక్కు మహేష్, సముద్రాల రవి, సువర్ణ బాబు, అన్నమానేటి రమేష్, రాము, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాదాత అడుసుమిల్లి సుబ్రమణ్యం అభినందనీయులు

● సీఏ విద్యార్థికి 1,75,000 సహకారం అందించిన ● నెక్స్ జెన్ ఎం డి అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణాజిల్లా మండవల్లి మండలం గన్నవరం గ్రామానికి చెందిన మందపాటి నాగ రామాంజనేయులు కుమార్తె లక్ష్మీ శరణ్య సి ఎ ఫౌండేషన్ పూర్తి చేసి ఇంటర్లో జాయిన్ అయ్యేందుకు మానవతా వారిని సంప్రదించగా వారు నెక్స్ జెన్ ఎం డి అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం తెలియజేశారు. కోచింగ్ నిమిత్తం 1,75,000 కాలేజీ యాజమాన్యానికి చెక్కు పంపిస్తామని ఎం డి సుబ్రమణ్యం తెలిపారు. ఈ సహకారం అందించిన విద్యాదాతకు అడుసుమిల్లి కి మానవతా రాష్ట్ర శాఖ తరపున జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానవతా రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# కాకినాడలో బయోమెథనేషన్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు..

● ఎనర్గాన్ లాజిస్టిక్స్ ఏజన్సీ ప్రతినిధులతో సమావేశమైన కమిషనర్ భావన



**కాకినాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** తడి చెత్త నుంచి కంప్రెస్డ్ బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బయో మెథనేషన్ ప్లాంట్ను కాకినాడ నగరంలో ఏర్పాటు చేయనున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన తెలిపారు. ఈ మేరకు బుధవారం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యాలయంలో ఎనర్గాన్ లాజిస్టిక్స్ వారు రూపొందించిన ప్రాజెక్టు ప్రజంటేషన్ను కమిషనర్ భావన పరిశీలించారు. పీపీపీ పద్ధతిలో సుమారు రూ.20 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈ ప్లాంట్కు సంబంధించిన వివరాలను ఎనర్గాన్ లాజిస్టిక్స్ హైదరాబాద్ ప్రతినిధులు కమిషనర్కు వివరించారు. బయోగ్యాస్ను ఎలా ఉత్పత్తి చేయబోయేది చూపించారు. నగరంలోని డంపింగ్ యార్డులో పేరుకుపోతున్న తడిచెత్తను ప్రాసెసింగ్ చేసి బయో గ్యాస్గా రూపొందిస్తారని కమిషనర్ తెలిపారు. ప్లాంట్ ఏర్పాటు చేయడమే కాదు.. దాని నిర్వహణ బాధ్యతను ఎనర్గాన్ లాజిస్టిక్స్ ప్రతినిధులే నిర్వర్తిస్తారన్నారు. దీని వల్ల నగరపాలక సంస్థకు ఆదాయం సమకూరుతుందని, చెత్త నుంచి సంపద సృష్టించినట్లు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ భావన, ఎస్ఈ వెంకట్రావు, ఎనర్గాన్ లాజిస్టిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నానాజీ ని మర్యాదపూర్వకంగా కలిసిన కొడాలి ఈశ్వరి



**కాకినాడ రూరల్,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టరుగా నూతనంగా నియమితులైన జనసేన పార్టీ వీర మహిళ కదలి ఈశ్వరి బుధవారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానా జీ స్వగృహం నందు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కదలి ఈశ్వరి కి ఎమ్మెల్యే పంతం నానాజీ శుభాకాంక్షలు తెలిపారు.

# వరద బాధితులకు హెచ్.సి.ఎల్ ఫౌండేషన్ చేయూత




**విజయవాడ,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** బుడమేరు వరద బాధితులకు హెచ్.సి. ఎల్ ఫౌండేషన్ సహకారంతో వాసవ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో విజయవాడ బెంజ్ సర్కిల్ లోని సంస్థ కార్యాలయంలో బుధవారం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వాసవ్య మహిళా మండలి ప్రతినిధి, అమ్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత రాణి మాట్లాడుతూ హెచ్.సి.ఎల్ ఫౌండేషన్ సహకారంతో సింగ్ నగర్ ప్రాంతంలోని బుడమేరు వరద బాధి తులు 400 మంది కుటుంబాలకు నిత్యావసరాలు, హైజీన్ కిట్లు అందజేసామని, వారిలో కొంతమంది బాధితులకు ఈరోజు సంస్థ కార్యాలయంలో నిత్యవసర కిట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత రాణి, వాసవ్య మహిళా మండలి ప్రతినిధి హాసిని, మండలి సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం మంత్రికి విరాళాల వెల్లువ..

● మంత్రి పార్థసారథి పర్యటనలో పలువురు విరాళాల చెక్కులను అందించారు...




**నూజివీడు/ఏలూరు,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** వార్తా ప్రభ నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో బుధవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రికి పలువురు వరద బాధితుల సహాయానికి గాను ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందించారు. నూజివీడు పట్టణంలోని టిడిపి నాయకులు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 1.26 లక్షల చెక్కును రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి కి అందించారు. సీతారాంపురం గ్రామ పెద్దలు తరపున 1.45 లక్షలు రూపాయల విరాళం చెక్కును మంత్రి కి అందజేశారు. అదే విధంగా స్థానిక రాము అనే వ్యక్తి రూ. 25 వేల రూపాయల చెక్కును మంత్రి కొలుసు పార్థసారధికి అందజేశారు. ఈ సందర్భంగా విపత్తు సమయంలో మానవత్వంతో స్పందించి సామాజిక బాధ్యతతో విరాళం అందజేసిన అందరిని మంత్రి అభినందించారు.

# కొనకళ్ళ అభినందనలు తెలియజేసిన కూటమి నేతలు



**కోడూరు,సెప్టెంబరు 25 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మాజీ సభ్యులు, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు కు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా మంగళవారం రాత్రి వారి నివాసం వద్ద కోడూరు మండల కూటమి నేతలు నారాయణరావును మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి ,దృశ్యాలువ తో సన్మానించి, అభినందనలు తెలియజేశారు..

